జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
Dr.బి ఆర్ అంబేడ్కర్ జయంతి
ప్రత్యేక సంచికలో
(14-04-2022)
కేవలం రూ.1000/- లకే B/W
శుభాకాంక్షలు తెలపండి

వివరాలకు 8886022523 సంప్రదించండి

సంపుటి 5 సంచిక 167 | హైదరాబాద్, ఏప్రిల్ 09 శనివారం 2022 | 8 పేజీలు | వెల: 5.00


ఫైల్ ఫొటో

## గవర్నర్, రాష్ట్ర సర్కార్ మధ్య విభేదాలు..

# తారా స్థాయికి..!

హైదరాబాద్: గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌కు రాష్ట్ర ప్రభుత్వానికి నడుమ సాగుతున్న 'పంచాయితీ' ముదిరి పాకాన పడింది. ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వతీరు, టీఆర్ఎస్ నేతల వ్యాఖ్యలపై గవర్నర్ తీవ్రం గా స్పందించారు. రాష్ట్ర ప్రభుత్వం తనను గౌరవించడం లేదని, రాజ్యాంగబద్ధంగా పనిచేయడం లేదనే రీతిలో వ్యాఖ్యలు చేశారు. ఇందుకు ప్రతిగా కొందరు రాష్ట్ర మంత్రులు కూడా అదే స్థాయిలో స్పందిస్తున్నారు. రాజ్‌భవన్ బీజేపీ పార్టీ కార్యాల యంలా మారిందని విమర్శలు గుప్పిస్తున్నారు.

**మోదీ, అమిత్ షాతో భేటీపై ఆసక్తి**

రాష్ట్ర ప్రభుత్వం తన పట్ల అనుసరిస్తున్న తీరుపై తమిళిసై గతంలోనే తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేయడంతోపాటు రాజ్‌భవన్‌లో ఉగాది వేడుకల సందర్భంగా.. తాను శక్తిమంతురాలినని, బలవంతంగా ఎవరూ తన తలవంచలేరంటూ స్వరం పెంచారు. అదే సమయంలో సీఎం, మంత్రులతో చర్చకు సిద్ధమని, ఎవరికైనా రాజ్‌భవన్ తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని కూడా అన్నారు. తాజాగా రెండు రోజులు ఢిల్లీలో మకాం వేసి ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్‌షా ను కలవడం ద్వారా రాజకీయ వర్గాల్లో ఉత్కంఠను రేపారు.

గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా పాడి కౌశిక్‌రెడ్డి అభ్యర్థిత్వాన్ని తిరస్కరించడం మొదలు మండలి ప్రొటెమ్ చైర్మన్ నియామకం, బడ్జెట్ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగం లేకపోవడం, మేడారం జాతర, యాదగిరిగుట్ట పర్యటనలో ప్రొటోకాల్‌కు తిలోదకాలివ్వడం తదితర అంశాలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. వీటిపై ఫిర్యాదులతోపాటు ప్రభుత్వ పా లన వైఫల్యాలు, శాంతిభద్రతలు, డ్రగ్స్, అవినీతి వంటి అం శాలపై గవర్నర్ నివేదిక సమర్పించినట్లు తెలిసింది.

**మీకే కాదు..మాకూ అవమానమే!**

రాష్ట్రంలో తనకు ఎదురైన అవమానాల గురించి కేంద్ర పెద్దలకు గవర్నర్ వివరించగా.. 'ఈ అవమానం మీకే కాదు.. మాకూ జరిగినట్టు భావిస్తున్నాం' అని వారు బదులిచ్చారని సమాచారం. రాష్ట్ర ప్రభుత్వంపై మరింత ఒత్తిడి పెరిగేలా రోడ్డు, రైలు మార్గాల్లో రాష్ట్రం నలుమూలలా పర్యటించేందుకు గవర్నర్ (మిగతా 2లో..)

## వృద్ధురాలిని నమ్మించి 50 లక్షలు కొట్టేసిన ఎస్బీఐ ఉద్యోగి



హైదరాబాద్: ఎస్బీఐ ఉద్యోగి ఒకరు చేతివాటం చూపాడు. తుకారాంగేట్ ఎస్బీఐ బ్రాంచిలో పనిచేస్తున్న ఉద్యోగి వృద్ధురాలికి సాయం చేస్తున్నట్లు నటించి రూ.50 లక్షలు కొట్టేశాడు. బ్యాంకుకు వచ్చిన వృద్ధురాలి నుంచి పలుమార్లు సంతకాలు తీసుకున్న నిందితుడు.. రూ.50లక్షల ఫిక్స్?డ్ డిపాజిట్ మొత్తాన్ని కొట్టేశాడు. విషయం ఆలస్యంగా గ్రహించిన బాధితురాలు తుకారాం గేట్ పోలీసులను ఆశ్రయించింది. అయితే అక్కడి సిబ్బంది పట్టించుకోకపోవడంతో నార్త్ జోన్ డీసీపీని కలిసి ఫిర్యాదు చేసింది. డీసీపీ ఆదేశాలతో కేసు నమోదుచేసిన తుకారాం గేట్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

## టీఆర్ఎస్ ధర్నాలో మున్సిపల్ చైర్ పర్సన్‌కు అవమానం

**మహిళా కౌన్సిలర్ల భర్తలు ఆకతాయిల్లా ప్రవర్తించారని చైర్ పర్సన్ కన్నీటి పర్యంతం**



భద్రాద్రి కొత్తగూడం జిల్లా:కేంద్ర ప్రభుత్వం తెలంగాణ వడ్ల కొనుగోలు చేయాలని మూడు రోజుల పాటు నిరసన కార్యక్రమాలు చేపట్టాలని టీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపువేరకు కొత్తగూడెంలో నిర్వహించిన కార్యక్రమంలో సొంత పార్టీ లీడర్, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతా మహాలక్ష్మి అవమానానికి గురయ్యారు. మహిళా కౌన్సిలర్ల భర్తలు ఆకతాయిల్లా ప్రవర్తించారని చైర్ పర్సన్ కన్నీటి పర్యంతం అయిన వీడియోలు స్థానికంగా వైరల్ అయ్యాయి. వడ్ల కొనుగోలు విషయంలో కేంద్రం వ్యవహరిస్తున్న తీరుకు వ్యతిరేకంగా శుక్రవారం టీఆర్ఎస్ నాయకులు చేపట్టిన నిరసనలో మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతా మహాలక్ష్మితో ఆకతాయిల్లా ప్రవర్తించారు మహిళ కౌన్సిలర్ల భర్తలు.ఆమెను వెనుక నుంచి బైకులతో ఢీ కొడుతు తనపట్ల అసభ్యకరంగా వ్యవహరించారని ఆవేదన వ్యక్తం చేశారు. తనను ర్యాలీ చేస్తున్నప్పుడు అగౌరపరిచారని పార్టీ పెద్దలకు ఫిర్యాదు చేశారు మున్సిపల్ చైర్ పర్సన్. వారికి ఎంత చెప్పిన వినకుండా తనతో ఆకతాయిల్లా వ్యవహరించారని కన్నీటి పర్యంతమయ్యారు.తాను ఇబ్బంది పడుతున్నానని, దండం పెడుతూ వేడుకున్న కాని వినకుండా అదే పనిగా ఆమె కాలి భాగాన్ని ఢీ కొడుతు ర్యాలీ కొనసాగించారని వాపోయారు. తనకు జరిగిన అవమానం గురించి ముఖ్యమంత్రి కేసిఆర్ దృష్టికి తీసుకెళ్తానని చైర్ పర్సన్ చెబుతున్నారు.

## మరోసారి ఆర్టీసీ చార్జీల బాదుడు



హైదరాబాద్: ప్రయాణికులపై టీఎస్ఆర్టీసీ మరోసారి భారం మోపింది. డీజిల్ సెస్ పేరుతో టీఎస్ఆర్టీసీ చార్జీలను పెంచింది. 25 రోజుల్లో మూడుసార్లు ఛార్జీలు పెంచారు. పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ సర్వీసుల్లో 2 రూపాయలు.. ఎక్స్‌ప్రెస్, సూపర్ లగ్జరీ, ఏసీ బస్సుల్లో రూ.5 పెంచారు. పెరిగిన బస్సు చార్జీల ధరలు శనివారం నుంచి అమలులోకి వస్తాయి. డీజిల్ రేట్లు పెరగడంతోనే చార్జీలు పెంచామని ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి తెలిపారు. నష్టాల ఊబి నుంచి కొంతైనా బయటపడేందుకుగాను 'డీజిల్ సెస్' విధించాలని టీఆఎస్ఆర్టీసీ భావించింది. వాస్తవానికి గత కొన్నేళ్లుగా ఆర్టీసీ నష్టాల్లో ఉంది. దీనికితోడు కరోనా కల్లోలం సృష్టించడంతో సంస్థ తీవ్ర నష్టాల్లో కూరుకుపోయింది. దీనినుంచి బయటపడేందుకుగాను మార్చిలో రౌండప్ చార్జీలు, టోల్ సెస్, ప్యాసింజర్ సెస్ పేరిట 10 శాతానికిపైగా చార్జీలను పెంచింది. ఆర్టీసీకి చమురు సంస్థలు బల్క్ సరఫరా నిలిపివేయడంతో ప్రైవేట్ బంక్‌ల నుంచి ఎక్కువ ధర చెల్లించి డీజిల్ కొనుగోలు చేయాల్సి వస్తోంది. ఇందుకు రోజుకు సుమారు రూ.35-40 లక్షల వరకు సంస్థపై అదనపు భారం పడుతున్నట్టు తెలుస్తోంది. గడిచిన వారం పది రోజులుగా ప్రయాణికుల ఆక్యుపెన్సీ 65 నుంచి 73 శాతానికి పెరిగినప్పటికీ ఆదాయం మాత్రం పెరగడంలేదు. సెస్ పేరుతోనైనా కొంత ఆదాయాన్ని పెంచుకోవాలని నిర్ణయం తీసుకున్నారు.

## ప్రజా సంగ్రామ యాత్రకు అనుమతివ్వండి..

**డీజీపీని కలిసిన బీజేపీ నేతలు**



హైదరాబాద్, : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ 14వ తేదీనుంచి చేపట్టనున్న ప్రజా సంగ్రామ యాత్రకు అనుమతించాలని తెలంగాణ డీజీపీ మహేందర్‌రెడ్డికి బీజేపీ రాష్ట్ర నేతలు వినతి పత్రం అందించారు. డీజీపీ కార్యాలయంలో శుక్రవారం మహేందరెడ్డిని బీజేపీ నేతలు, మండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్, మాజీ ఎమ్మెల్యేలు కూన శ్రీశైలం గౌడ్, ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్, పాదయాత్ర ప్రముఖ్ గంగిడి మనోహర్‌రెడ్డి, సహ ప్రముఖ్ తూళ్ళ వీరేందర్ గౌడ్ తదితరులు కలిశారు.14వ తేదీ నుంచి ఆలంపూర్ జోగులాంబ దేవాలయం నుంచి సంజయ్ రెండవ విడత పాదయాత్ర చేపట్టనున్న సంగతి తెలిసిందే. ఈ యాత్రకు తగిన భద్రత కల్పించాలని నేతలు డీజీపీని కోరారు.రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకునేందుకు ఈ యాత్ర జరుపుతున్నామని, మొదటి విడత యాత్ర ప్రశాంతంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించామని గుర్తు చేశారు. కొంత కాలంగా టీఆర్ఎస్ ప్రభుత్వం దౌర్జన్యాలకు దిగుతూ ప్రజల్లో చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తోందని, దాడులు చేయాలంటూ శ్రేణులను రెచ్చగొడుతుందని డీజీపీ సమర్పించిన వినతి పత్రంలో నేతలు పేర్కొన్నారు. దాడులకు తావు లేకుండా ప్రశాంతంగా యాత్ర జరిగేందుకు కావాల్సిన పోలీసు బందోబస్తును కల్పించాలన్నారు. యాత్రపై దాడులు చేసేందుకు టీఆర్ఎస్ శ్రేణులు కుట్ర చేసే అవకాశాలున్నాయని, శాంతియుతంగా యాత్ర జరిగేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

## రేపటి నుండి కోవిషీల్డ్ బూస్టర్ డోస్




న్యూఢిల్లీ: పద్దెనిమిది ఏళ్లు పైబడిన వారిని ఈనెల 10 నుంచి కోవిడ్ బూస్టర్ డోస్ తీసుకునేందుకు అనుమతిస్తున్నట్టు కేంద్రం శుక్రవారంనాడు ప్రకటించడంతో బూస్టర్ డోస్ వెల ఎంతో సెరెం ఇన్‌స్టిట్యూట్ సీఈవో అదర్ పూనావాలా వెల్లడించారు. కోవిషీల్డ్ బూస్టర్ ధర పన్నులతో కలుపుకొని రూ.600 అని, కొవోవాక్స్‌ను బూస్టర్‌గా అనుమతిస్తే దాని ధర పన్నులతో కలిసి రూ .900 ఉంటుందని తెలిపారు. కేంద్రం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సకాలంలో తీసుకున్న నిర్ణయంగా ఆయన అభివర్ణించారు. 18 ఏళ్లు పైబడిన వారికి ఈనెల 10 నుంచి కోవిడ్ బూస్టర్ డోస్చాలా దేశాలు బూస్టర్ డోస్ తీసుకోని వారిపై ఆంక్షలు విధిస్తున్నందున విదేశాలకు వెళ్లాలని అనుకుంటున్న అనేక మంది వెళ్లలేకపోతున్నారని, ఈ దశలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుందని అన్నారు. బూస్టర్ డోస్‌లకు ఆర్డరిచ్చే ఆసుపత్రులు, డిస్ట్రిబ్యూటర్లకు సెరుం ఇన్‌స్టిట్యూట్ పెద్దమొత్తంలో డిస్కౌంట్ ఆఫర్ ఇస్తుందని ఆయన చెప్పారు. కాగా, దీనికి ముందు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఒక ప్రకటన చేస్తూ, 18 ఏళ్లు పైబడిన వారికి ప్రైవేటు వ్యాక్సినేషన్ సెంటర్లలో బూస్టర్ డోస్ ఈనెల 10వ తేదీ నుంచి అందుబాటులోకి వస్తుందని తెలిపింది. రెండో డోసు తీసుకుని 9 నెలలు పూర్తయిన 18 ఏళ్ల వయస్సు పైబడిన వారే ఈ బూస్టర్ డోస్ తీసుకునేందుకు అర్హులని పేర్కొంది.

## 11న ఢిల్లీలో తెలంగాణ తడాఖా చూపిస్తాం : ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి



న్యూఢిల్లీ : ధాన్యం సేకరణ విషయంలో కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఈ నెల 11న ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో టీఆర్ఎస్ పార్టీ ధర్నా చేపట్టనుంది. ఈ నేపథ్యంలో తెలంగాణ భవన్‌లో ఏర్పాట్లను ఎంపీలు సంతోష్ కుమార్, రంజిత్ రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. వరి ధాన్యం సేకరించేంత వరకు కేంద్రంపై పోరాటం కొనసాగుతోందని తేల్చిచెప్పారు. తెలంగాణ రైతులకు అండగా ఉంటామని స్పష్టం చేశారు. తెలంగాణ రైతులు 300 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించారని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం కావాలనే తెలంగాణ రైతుల పట్ల కక్షపూరితంగా ప్రవర్తిస్తుందన్నారు. పంజాబ్, హర్యానాలో ధాన్యం సేకరించిన మాదిరిగానే తెలంగాణ నుంచి కూడా ఎఫ్‌సీఐ ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఇదే అంశంపై ధర్నా చేస్తున్నామని తెలిపారు. కేంద్రం ధాన్యం సేకరించాలనే డిమాండ్‌తో ఇప్పటికే ప్రతి గ్రామం, మండలం, జిల్లా కేంద్రాల్లో ధర్నాలు చేశామని గుర్తు చేశారు. తెలంగాణ ధాన్యాన్ని కేంద్రం సేకరించకపోతే తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుందన్నారు. తెలంగాణ తడాఖా, దమ్ము చూపిస్తామని పల్లా రాజేశ్వర్ రెడ్డి హెచ్చరించారు.

**ధర్నాకు 1500 మంది వరకు హాజరు**

11న ఢిల్లీలో చేపట్టబోయే ధర్నాకు 1500 మంది వరకు ప్రజాప్రతినిధులు హాజరవుతారని ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దిశానిర్దేశంలోనే ఈ ధర్నా చేపడుతున్నామని స్పష్టం చేశారు. టీఆర్ఎస్ పార్టీ తరపున ఎన్నికైన ప్రజాప్రతినిధులందరూ ధర్నాలో పాల్గొంటారని పలా రాజేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.

మనువాద రాజకీయ పార్టీలు
ఇచ్చిన ఎజెండా మీద
మన అభిప్రాయాలు తెలిపితే
భిన్నాభిప్రాయాలు వస్తాయి
మన అభివృద్ధి, మన ఐక్యత శూన్యం.
డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ గారు ఇచ్చిన
కాన్స్టిట్యూషన్ మీద మాట్లాడితే..
బహుజన అభివృద్ధి దేశాభివృద్ధితో పాటు
బహుజన రాజ్యాధికారం వస్తది.
పూలే అంబేడ్కర్
రాజ్యాధికార సమితి
(PARS)

# రెండు తెలుగు రాష్ట్రాలలో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి అనుబంధ విభాగాల ఏర్పాటు



హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) :ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని అన్ని పార్లమెంట్స్ పరిధి లో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి 38 అనుబంధ విభాగాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు పార్స్ కేంద్ర కమిటీ సభ్యురాలు గూడూరి సీతామహాలక్ష్మీ. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి అనుబంధ విభాగానికి పార్ల మెంట్ కమిటీ/ అసెంబ్లీ కమిటీ/ మండల కమిటీల నిర్మాణము లో పాటించవలసిన పలు సూచనలు చేశారు. కొన్ని సూచనలను సోదాహరణంగా వివరిస్తూ అనుబంధ సంఘాల్లో ఒకటైన అడ్వకేట్స్ విభాగానికి ఈ క్రింది విధంగా కమీటీలను వేయాలని తెలిపారు.

1. పార్లమెంట్ కమిటీ లో ప్రెసిడెంట్‌గా ఉన్న నాయకులు 7 కులాలతో లేక అంతకంటే ఎక్కువ కులాలతో పార్లమెంట్ కమిటీని ఏర్పాటు చేయాలి. ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్, సెక్రటరీ, ట్రెజరర్‌లను నామినేట్ చేయాలి.

2. పార్లమెంట్ కమిటీ వారు 7 కులాలు అంతకుమించిన కులాలతో అసెంబ్లీ కమిటీ ఏర్పాటు చేయాలి. ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్, సెక్రటరీ, ట్రెజరర్‌లను నామినేట్ చేయాలి.

3. అసెంబ్లీ కమిటీ 7 కులాలతో అంతకుమించిన కులాలతో మండల కమిటీలను ఏర్పాటు చేయాలి. ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్, సెక్రటరీ, ట్రెజరర్‌లను నామినేట్ చేయాలి.

4. మండల కమిటీలు 3 లేక అంతకంటే ఎక్కువ కులాలతో జడ్పీటిసి, ఎంపీటిసి లను నామినేట్ చేయాలి.

5. అసెంబ్లీ కమిటీ వారు, వారి పరిధిలో మున్సిపాలిటీ కానీ, కార్పొరేషన్ గానీ వుంటే కార్పొరేటర్ కమిటీలు, కౌన్సెలర్ కమిటీలు ఏర్పాటు చేయాలి.

6. అడ్వకేట్ అనుబంధ విభాగాల కమిటీ వారు అడ్వకేట్ విభాగాలను ఏర్పాటుచేస్తూ మిగిలిన 37 అనుబంధ విభాగాలు మరియు రాజకీయ విభాగానికి పనిచేసే ఆసక్తి ఉన్న నాయకులు మీకు తెలిసిన యెడల వారిని నామినేట్ చేయటానికి స్టేట్ కో-ఆర్డినేటర్ కు గానీ, ఏపీ ఇంచార్జి కి గానీ ప్రతిపాదన లు చేయవచ్చు.

7. అనుబంధ విభాగాలు, రాజకీయ కమిటీ లు పెట్టిన తరువాత గ్రామ కమిటీల ను నియమించబడును

పై విధంగా గానే మిగిలిన 37 అనుబంధ సంఘాల కమిటీల నిర్మాణం జరగాలి

ఈ కార్యక్రమంలో పలువురు పార్స్ సభ్యులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం ధాన్యాన్ని కొనే వరకు పోరాటమే

**జెడ్పీటిసి అరిగేల నాగేశ్వర్ రావు**



ఆసిఫాబాద్ జిల్లా ఏప్రిల్ 08 (ప్రజాపాలన, ప్రతినిధి) : రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యాన్ని కేంద్ర ప్రభుత్వం కొనే వరకు పోరాడుదాం అని జడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్ రావు స్పష్టం చేశారు. శుక్రవారం పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాగేశ్వర్ రావు మాట్లాడుతూ కేంద్రం ధాన్యాన్ని కొనే వరకు రైతులు తమ ఇండ్లపై నల్ల జెండాలను ఎగుర వేయాలని తెలంగాణ ప్రజల సత్తాప్రధాన మంత్రికి తెలియాలి అన్నారు. సీఎం కేసీఆర్ ప్రజల శ్రేయస్సు కోసం ఆలోచన చేస్తారని, అతి తక్కువ సమయంలో అన్ని సమస్యలు నమస్కరించి రాష్ట్రాన్ని దిక్సూచి గా ఏర్పాటు చేశారన్నారు. ప్రాజెక్టు ఏర్పాట్లతో లక్షలాదిఎకరాల సాగు పెరిగింది అన్నారు. పంజాబ్ హర్యానాలలో కేంద్రం ఎలా కొనుగోలు చేసిందోతెలంగాణలో కూడా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో రైతులు ఆత్మహత్యలకు గురవుతున్నారని, కానీ ప్రత్యేక రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో రైతులతో పాటు ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని గుర్తు చేశారు. ధాన్యం కొనుగోలు చేయాలని ఈ నెల 11 వ తేదీన ఢిల్లీలో రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చేపటే నిరసన కార్యక్రమానికి హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు బొమ్మెన రాము గౌడ్, చేన్నవేణి నంబయ్య లు పాల్గొన్నారు.



ఇటీవల అనారోగ్యంతో హైదరాబాద్ లో మృతి చెందిన ప్రముఖ సమతావాది, కమలాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పరిపాటి జనార్ధన్ రెడ్డి పెద్దకర్మ పింగళి వెంకట్రామిరెడ్డి హాల్లో జరిగింది. కార్యక్రమంలో జనార్ధన్ రెడ్డి చిత్రపటం వద్ద నివాళ్లు అర్పిస్తున్న రాష్ట్రీయ లోక్ జనశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఇనుగాల భీమారావు, ప్రధాన కార్యదర్శి గుజ్జుల రామకృష్ణా రెడ్డి

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు, కోల్ ఇండియా హై పవర్ వేతనం చెల్లించాలి

మంచిర్యాల టౌన్, ఏప్రిల్ 08, ప్రజాపాలన : సింగరేణి సంస్థ లో పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, కోల్ ఇండియా లో అమలు చేస్తున్న హై పవర్ వేతనం రోజుకు 930 రూపాయలు కార్మికులకు అందించాలని డిమాండ్ చేస్తూ బిజెపి జిల్లా అధ్యక్షులు రఘునాథ్ ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ జి ఏమ్ కార్యాలయం ఎదుట దీక్ష చేపట్టినారు. అనంతరం ఈ సమస్య పై శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ కు మెమొరాండం అందించి ఈ విషయం సింగరేణి సి ఏమ్ డి దృష్టికి తీసుకెళ్లి ఈ సమస్య తొందరగా పరిష్కరించి కాంట్రాక్ట్ కార్మికులకు న్యాయం చేయాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ 2014 లో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు వ్యవస్థ ఉండకూడదని అందరినీ రెగ్యులరైజ్ చేస్తామని చెప్పి ఇప్పటి వరకు ఏ ఒక్క ఉద్యోగిని కూడా క్రమబద్ధీకరించలేదని అన్నారు. గత నెల అసెంబ్లీలో మాట్లాడుతూ 11 వేల ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని చెప్పి సింగరేణి లో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికుల క్రమబద్ధీకరణ గురించి మాట్లాడకుండా కార్మికులను అవమానపరిచారని అన్నారు. సింగరేణి సంస్థలో పనిచేస్తున్న 25 వేల మంది కాంట్రాక్టు మరియు ఔట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. కాంట్రాక్టు మరియు ఔట్ సోర్సింగ్ కార్మికులకు కోల్ ఇండియాలో అందిస్తున్న హైపవర్ కమిటీ వేతనాలు అందించకుండా కార్మికుల శ్రమను ఈ రాష్ట్ర ప్రభుత్వం దోపిడీ చేస్తుందని అని అన్నారు. కార్మికులకు కోల్ ఇండియా హై పవర్ రోజు వేతనం 930 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

## పెట్రోల్ బంక్ యజమానులపై చర్యలు తీసుకోవాలి

**డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కార్తీక్**



ఆసిఫాబాద్ జిల్లా ఏప్రిల్ 08 (ప్రజాపాలన, ప్రతినిధి) : జిల్లా వ్యాప్తంగా ఉన్న పెట్రోల్ బంక్ లలో వినియోగదారులకు ఇలాంటి సౌకర్యాలు ఉండడంలేదని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గోడిశెల కార్తీక్ అన్నారు. శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కార్తీక్ మాట్లాడుతూ జిల్లాలోని అనేక పెట్రోల్ బంకులో ఉచిత ఏర్ ఫిల్లింగ్ ఏర్పాటు చేయడం లేదని, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, బంకు యజమానులు ఎలాంటి సౌకర్యాలు చేయడం లేదని అన్నారు. వినియోగదారులు అడిగినా వారినే మర్యాద లేకుండా ప్రవర్తిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం పెట్రోల్ బంకులో సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆదేశాలు ఉన్నప్పటికీ జిల్లా పరిధిలో ఉన్న బంకుల లో సౌకర్యాలు ఏర్పాటు చేయడం లేదన్నారు. వెంటనే పెట్రోల్ బంకుల్లో నాకు సౌకర్యాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేదంటే వినియోగదారులతో కలిసి పెట్రోల్ బంకుల ఎదుట ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మాలాశ్రీ, సతీష్, నిఖిల్, టికానంద్, పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పై దాడులు సిగ్గుమాలిన చర్య

**టి.జే.ఎ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు చొక్కారపు శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ పార్వతి సురేష్**



మంచిర్యాల టౌన్, ఏప్రిల్ 08, ప్రజాపాలన : మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజవర్గం భీమిని మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల కు చెందిన భూమి కబ్జాకు గురి అవుతున్న విషయం పై వార్తలు వ్రాసిన విలేకరుల పై అసభ్య పదజాలంతో దూషించిన వ్యక్తులను చట్టపరమైన చర్యలు తీసుకొని జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ మంచిర్యాల జిల్లాఅధ్యక్షుడు చొక్కారపు శ్రీనివాస్ జనరల్ సెక్రటరీ పార్వతి సురేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడుల సంస్కృతి ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్రం లో ముఖ్యంగా మంచిర్యాల జిల్లాలో రోజు రోజుకు పెరిగిపోతున్నాయి అని, మొన్నటికీ మొన్న మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి కి చెందిన వెంకటేశ్ పై వాహనాల తగలబెట్టడం మర్చిపోక ముందే నేడు అదే బెల్లంపల్లి నియోజక వర్గం భీమిని మండలానికి చెందిన విలేకరుల పై జరిగిన దాడులు స్వేచ్ఛా స్వాతంత్ర్యానికి, ప్రత్రిక స్వేచ్ఛను హరించేల వున్నాయని అన్నారు. విలేఖరుల పై దాడులు చేయడం వలన వాస్తవాలను, వార్తల్ని ఆపలేరు అని, బెదిరింపులకు పాల్పడితే, దాడులకు దిగితే సహించేది లేదని హెచ్చరించారు. వార్త కథనాలపై ఏమైనా సందేహాలు వుంటే తెలపాలని, లేదా వాటిని ఖండించాల్సిన అవసరం వుంటుంది కానీ ఈ విధంగా భౌతిక దాడులు చేస్తూ, బెదిరింపులకు పాల్పడితే, విలేఖరుల ను దుషిస్తే ఊరుకునేది లేదని, జర్నలిస్టుల పై దురుసుగా ప్రవర్తించిన వారి ఇంటి ముట్టడి చేస్తామని తెలిపారు. జిల్లాలోని పోలీస్ యంత్రాంగం జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని, దాడులు చేసిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. సమాజంలో ఇలాంటి దాడుల సంస్కృతికి అడ్డుకట్ట వేయకపోతే రానున్న రోజుల్లో ప్రజలు బానిసగా పరిస్థితి ఏర్పడుతుందని, నిజాలు బయటకి వెల్లడించే అవకాశం ఉండదని అన్నారు. జర్నలిస్టుల పై జరుగుతున్న దాడులను యావత్ ప్రజానీకం ముక్తకంఠంతో వ్యతిరేకించాలని ఆహోర్నిషలు సమాజ శ్రేయస్సుకు కృషి చేస్తున్న జర్నలిస్టులకు అండగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా నాయకులు కేదార్నాథ్, రాకేష్, ప్రవీణ్, శ్రీలత, భీమినీ మండల విలేఖరులు, సంతోష్ కుమార్, రవి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పార్స్ పొన్నూరు నియోజకవర్గ అధ్యక్షులుగా బిళ్ళ కిషోర్ బాబు నియామకం



ఏప్రిల్ 08 ప్రజాపాలన ప్రతినిధి: పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి (పార్స్) పొన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు గా బిళ్ళ కిషోర్ బాబు నియమితులయ్యారు. ఈ మేరకు పార్స్ స్టేట్ కోఆర్డినేటర్ కటికల రవికుమార్, పొన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు గా బిళ్ళ కిషోర్ బాబును నియమిస్తు ఉత్తర్వులు జారీ చేశారు. మీరు మీ పరిధిలొ రాజకీయ అవగాహన ముఖ్య నాయకులతో కమిటీలను నియమించడంతో పాటు బహుజన వాదాన్ని బలపరిచే వివిధ రంగాలలో పని చేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా మీ పరిధిలొ నియమించి, రెండు విభాగాల మధ్య సమన్వయ పరిచి వారందరి సహకారంతో బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని ఈ సంధర్భంగా ఆయన పేర్కొన్నారు. బిళ్ళ కిషోర్ బాబు నియామకం పట్ల పలువురు బహుజనులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేసారు.

## పార్స్ ప్రత్తిపాడు నియోజకవర్గ అధ్యక్షులుగా బండ్లమూడి స్టాలిన్ బాబు నియామకం



ఏప్రిల్ 08 ప్రజాపాలన ప్రతినిధి: పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి (పార్స్) ప్రత్తిపాడు నియోజకవర్గ అధ్యక్షులు గా బండ్లమూడి స్టాలిన్ బాబు నియమితులయ్యారు. ఈ మేరకు పార్స్ స్టేట్ కోఆర్డినేటర్ కటికల రవికుమార్, ప్రత్తిపాడు నియోజకవర్గ అధ్యక్షులు గా బండ్లమూడి స్టాలిన్ బాబును నియమిస్తు ఉత్తర్వులు జారీ చేశారు. మీరు మీ పరిధిలొ రాజకీయ అవగాహన ముఖ్య నాయకులతో కమిటీలను నియమించడంతో పాటు బహుజన వాదాన్ని బలపరిచే వివిధ రంగాలలో పని చేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా మీ పరిధిలొ నియమించి, రెండు విభాగాల మధ్య సమన్వయ పరిచి వారందరి సహకారంతో బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని ఈ సంధర్భంగా ఆయన పేర్కొన్నారు. బండ్లమూడి స్టాలిన్ బాబు నియామకం పట్ల పలువురు బహుజనులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేసారు.

## పార్స్ గుంటూరు ఈస్ట్ నియోజకవర్గ అధ్యక్షులుగా షేక్ కామార్జహా నియామకం



ఏప్రిల్ 08 ప్రజాపాలన ప్రతినిధి: పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి (పార్స్) గుంటూరు ఈస్ట్ నియోజకవర్గ అధ్యక్షులు గా షైక్ కామార్జహా నియమితులయ్యారు. ఈ మేరకు పార్స్ స్టేట్ కోఆర్డినేటర్ కటికల రవికుమార్, గుంటూరు ఈస్ట్ నియోజకవర్గ అధ్యక్షులు గా షేక్ కామార్జహా ను నియమిస్తు ఉత్తర్వులు జారీ చేశారు. మీరు మీ పరిధిలొ రాజకీయ అవగాహన ముఖ్య నాయకులతో కమిటీలను నియమించడంతో పాటు బహుజన వాదాన్ని బలపరిచే వివిధ రంగాలలో పని చేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా మీ పరిధిలొ నియమించి, రెండు విభాగాల మధ్య సమన్వయ పరిచి వారందరి సహకారంతో బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని ఈ సంధర్భంగా ఆయన పేర్కొన్నారు. షేక్ కామార్జహా నియామకం పట్ల పలువురు బహుజనులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేసారు.

## అంబేద్కర్ జయంతిని గ్రామాలలో ప్రజల సమక్షంలో జరుపుకోవాలి

**కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం దినకర్**




ఆసిఫాబాద్ జిల్లా ఏప్రిల్ 08 (ప్రజాపాలన, ప్రతినిధి) : ఈనెల14 న జరిగే ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, అంబేద్కర్ జయంతిని అన్ని గ్రామాలలో ప్రజల సమక్షంలో జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం దినకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా దినకర్ మాట్లాడుతూ ఈనెల 14 న డాక్టర్ అంబేద్కర్ జయంతిని ఇప్పటికే ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. జిల్లాలో ఉన్న అన్ని గ్రామాలలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజల సమక్షంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించే విధంగా ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. జయంతిని జరపకుండా నిర్లక్ష్యం చేస్తే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ జిల్లా కమిటీ కోరుకుంటుందని అన్నారు.

## జిల్లాలో మూడు నెలల పాటు సదరం క్యాంపులు

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, ఎప్రిల్08, ప్రజాపాలన :జిల్లాలో రానున్న మూడు నెలల పాటు సదరన్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి సురేందర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మూగ,చెవిటి సదరన్ క్యాంపు ఈనెల 12వ తేదీన, మే 10వ తేదీన, జూన్ 7న, కంటిచూపుకు సంబంధించి సదరం క్యాంప్ ఈ నెల 20న, మే 18న, జూన్ 15వ తేదీన, మానసిక వైకల్యానికి సంబంధించి సదరన్ క్యాంపు ఈనెల 26వ తేదీన, మే 24, జూన్ 28 వ తేదీన నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎముకలకు సంబంధించిన సదరం క్యాంప్ ఈనెల 28న, మే 12న, జూన్ 21 న నిర్వహించడం జరుగుతుందని జిల్లాలోని వికలాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

## గవర్నర్, రాష్ట్ర సర్కార్ మధ్య విభేదాలు..తారా స్థాయికి..!

(మొదటి పేజీ తరువాయి)

ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు.

ప్రజల నుంచి ఫిర్యాదులు, విజ్ఞాపనలను స్వీకరించడానికి వచ్చే నెల నుంచి రాజ్‌భవన్‌లో ప్రజాదర్బార్ నిర్వహిస్తామని ఇప్పటికే ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఈ వివాదం రాబోయే రోజుల్లో రాష్ట్ర రాజకీయాల్లో ప్రధాన అంశంగా మారే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

ప్రజాపాలన
సంపాదకీయం
శనివారం 09, ఏప్రిల్ 2022

# అశాంతి అంచున ఆర్థికం!

ప్రస్తుతం మనం 'జనాభా లాభం' (డెమోగ్రాఫిక్ డివిడెండ్- ఒక దేశంలో పని చేసే వయసున్న జనాభా పెరగడం వల్ల జరిగే ఆర్థిక వృద్ధి) ప్రయోజనాలను పొందుతున్నాం. ఆహారోత్పత్తిలో సమృద్ధి, వైద్య విజ్ఞాన శాస్త్రాలలో పురోగతి ఫలితంగా ప్రజల సగటు జీవిత కాలం గణనీయంగా పెరిగింది. తత్ఫలితంగా 12 నుంచి 25 సంవత్సరాల మధ్య వయసు గల వారు ఏటా భారీ సంఖ్యలో కార్మిక విపణిలోకి ప్రవేశిస్తున్నారు. స్థూల దేశియోత్పత్తి (జీడీపీ)లో 1 శాతం పెరుగుదల ఉద్యోగితలో 0.2 శాతం పెరుగుదలకు దారి తీస్తుందని అపీ జే స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అధ్యయనం ఒకటి అంచనా వేసింది. ప్రపంచ స్థాయిలో జీడీపీ 1 శాతం పెరుగుదల ఉద్యోగాల సృష్టిలో 0.3 శాతం పెరుగుదలకు దారి తీస్తుందని మరో అధ్యయనం నిర్ధారించింది. మనం శీఘ్రగతిన 10 శాతం వృద్ధి రేటును సాధించినప్పటికీ ఉద్యోగితలో పెరుగుదల కేవలం 2 శాతం మాత్రమే ఉంటుంది. కార్మిక విపణిలోకి ప్రవేశిస్తున్న యువజనులు అందరికీ ఉద్యోగావకాశాలు కల్పించడం ఈ పరిమిత అభివృద్ధితో అసాధ్యం. 2022-23 ఆర్థిక సంవత్సర కేంద్ర బడ్జెట్‌లో మూలధన వ్యయాలను గణనీయంగా పెంచారు. ఇవి సంపూర్ణంగా స్వాగతించాల్సిన కేటాయింపులు. అయితే మన యువజనులకు అవసరమైన ఉద్యోగాలు అన్నిటినీ సృష్టించడానికి ఈ సానుకూల చర్య దోహదం చేయదు. ఈ పరిస్థితులలో కొత్త ఉద్యోగాలను సమృద్ధిగా సృష్టించేందుకు నిర్దిష్ట చర్యలు చేపట్టవలసివుంది. వస్తూత్పత్తి, మేధోరంగ ఉద్యోగాల నిర్వహణకు రోబో, కృత్రిమ మేధ సాంకేతికతల వినియోగం అంతకంతకూ ఇతోధికమవుతున్నప్పటికీ మన యువజనులకు అధునాతన ఉద్యోగ నైపుణ్యాలను సంపూర్ణ స్థాయిలో సమకూర్చాలి. ఉదాహరణకు విద్యాబోధన విషయంలో విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య పరస్పర ప్రత్యక్ష సంబంధాలు తప్పనిసరి. అలాగే ఆరోగ్యభద్రత విషయంలో రోగులు, డాక్టర్ల మధ్య కూడా అటువంటిది అనివార్యం. పర్యాటకరంగం విలసిల్లాలంటే హోటళ్ల నిర్వాహకులు, పర్యాటకుల మధ్య పరస్పర ప్రత్యక్ష సంబంధాలకు అమిత ప్రాధాన్యముంది. రోబోలు, కృత్రిమమేధ మూలంగా విద్యా, వైద్య, పర్యాటక రంగాలలో సంప్రదాయ ఉద్యోగాలు అంతరించిపోయే ప్రమాదం లేదు. సమస్యేమిటంటే సదరు ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలను సమకూర్చుకునేందుకు చాలా ప్రయత్నం చేయవలసి ఉంది. అయితే మన యువజనులు ప్రభుత్వోద్యోగాలు పొందేందుకే అధిక ప్రాధాన్యమిస్తున్నారు! కారణమేమిటి? ప్రభుత్వోద్యోగాలు పొందినవారు మంచి సంపాదనపరులు కావడాన్ని వారు గమనిస్తున్నారు. ప్రభుత్వేతర ఉద్యోగాలలోని వారికి ఆదాయం అంతగా లేకపోవడమనేది కూడా వారిని ప్రభుత్వోద్యోగాల వైపే మొగ్గు చూపేలా చేస్తోంది. ఈ కారణంగా విద్యా, ఆరోగ్య భద్రతా, పర్యాటక రంగాల ఉద్యోగాలకు సంబంధించిన నైపుణ్యాలను సంతరించుకునేందుకు వారు పెద్దగా శ్రద్ధ చూపడం లేదు. ఉత్పత్తి కార్యకలాపాలలో కార్మికులను భారీ సంఖ్యలో నియమించుకునేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం. ఇది ప్రభుత్వం చేపట్టవలసిన రెండో చర్య. ఒక నిర్దిష్ట పనిని కార్మికులచేత చేయించుకోవాలో లేక యంత్రాలచేత చేయించుకోవాలో పారిశ్రామికవేత్తలు నిర్ణయించుకోవల్సివుంది. ఉదాహరణకు సరుకుల రవాణా ట్రక్కులను లోడ్ చేయడమనేది యంత్రాలతో చేయించాలా లేక కార్మికులతో చేయించడమా? అనే విషయాన్ని తీసుకుందాం. సమర్థంగా, త్వరితగతిన పని పూర్తిచేసే కార్మికులు, అందునా తక్కువ కూలీకి లభ్యమైతే వారితో చేయించుకోవడం లాభదాయకమని పారిశ్రామికవేత్తలు భావిస్తారు. అయితే మన దేశంలో సంఘటిత కార్మికులకు కార్మిక చట్టాలు అనేక రక్షణలు కల్పిస్తున్నాయి. దీంతో వారిని సమర్థంగా పని చేయించుకోలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. మరో సమస్య కూడా ఉంది. కార్మిక సంఘాలు ఉత్పత్తి ప్రక్రియలకు తీవ్ర అవరోధాలు సృష్టిస్తున్నాయి. ఈ కారణంగా పారిశ్రామికవేత్తలు కార్మికుల కంటే యంత్రాలనే ఎక్కువగా ఉపయోగించుకునేందుకు మొగ్గు చూపుతున్నారు. మార్గాంతరమేమిటి? కార్మిక చట్టాలను సరళీకరించడమే. ఒక యజమాని నిర్భయంగా గణనీయమైన సంఖ్యలో కార్మికులను నియమించుకోగల పరిస్థితిని కల్పించడం. అప్పుడు మాత్రమే పారిశ్రామికవేత్తలు మరిన్ని ఉద్యోగాలను సృష్టించగలుగుతారు. యంత్రాలను తక్కువగాను, కార్మికులను ఎక్కువగాను ఉపయోగించుకునే చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు మరింతగా పన్ను మినహాయింపు కల్పించాలి. ఇది ప్రభుత్వం చేపట్టవలసిన మూడో చర్య. ఇక్కడ సమస్యేమిటంటే వస్తుసేవల పన్ను (జీఎస్టీ) వ్యవస్థలో అన్ని పరిశ్రమలకు ఒకే పన్ను రేటు ఉండడం. చిన్న పరిశ్రమలు పెద్ద పరిశ్రమలతో పోటీ పడలేవు. చిన్న పరిశ్రమల మార్కెట్లు అన్నీ అంతకంతకూ కార్పొరేట్ కంపెనీలకు బదిలీ అవుతున్నాయి. మరి ఉత్పత్తి కార్యకలాపాలలో రోబోలు, స్వయం చాలక యంత్రాలు, కృత్రిమ మేధను ఉపయోగించుకునేవి కార్పొరేట్ కంపెనీలే కాదూ? దీనివల్ల ఉద్యోగాల సృష్టిలో పెరుగుదల అసాధ్యమవుతుంది. తత్కారణంగానే మన స్థూల దేశియోత్పత్తిలో 1 శాతం పెరుగుదల ఉద్యోగితలో 0.2 శాతం పెరుగుదలకు మాత్రమే కారణమవుతుంది. ప్రపంచవ్యాప్తంగా ఈ వృద్ధి (0.3 శాతం) మన దేశంలో కంటే అధికంగా ఉందనే వాస్తవాన్ని మనం విస్మరించకూడదు. దీన్ని దృష్టిలో ఉంచుకుని చిన్న పరిశ్రమలకు, పెద్ద పరిశ్రమలకు రెండు వేర్వేరు జీఎస్టీ రేట్లను ప్రవేశపెట్టవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. కెనడా, అమెరికాలలో అనేక జీఎస్టీ రేట్లు అమలులో ఉన్నాయి. అయినప్పటికీ వివిధ వస్తువులను ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి ఎటువంటి ఆటంకాలు, అవరోధాలు లేకుండా రవాణా చేయడం సాధ్యమవుతుంది. చిన్న పరిశ్రమలకు పన్ను రేటును తక్కువ స్థాయిలో నిర్ణయిస్తే అపుడు అవి పెద్ద పరిశ్రమలతో సమర్థంగా పోటీపడగలుగుతాయి. మరిన్ని ఉద్యోగాలను సృష్టించగలుగుతాయి. మూలధన వ్యయాలను గణనీయంగా పెంచి 10 శాతం వృద్ధిరేటును సాధించినప్పటికీ, ఉద్యోగాల సృష్టిలో పెరుగుదల 2 శాతానికి మించి ఉండదు. ఇది, కొత్తగా కార్మిక విపణిలోకి ప్రవేశిస్తున్న మన యువజనుల ఉద్యోగ అవసరాలను ఏమాత్రం తీర్చలేదు. కనుక ఉద్యోగాలను సమృద్ధంగా సృష్టించేందుకు మనం ప్రత్యేక ప్రయత్నాలు చేయవలసిన అవసరముంది. ఇది జరగని పక్షంలో నిరుద్యోగం మరింతగా పెచ్చరిల్లిపోతుంది. అది సమాజంలో అంతులేని అశాంతికి దారితీస్తుంది.

# నాయకులు నేర్చుకోని రాజనీతి



'వ్యక్తికి బహువచనం శక్తి' అనడం ఎంత సబబుగా ఉన్నా కొన్ని సందర్భాలలో ఆ శక్తి స్వీయ విధ్వంసకారి కావడం కద్దు. వాఘా సరిహద్దుకు ఆవల, ఈవల రాజకీయ రంగంలోకి ప్రవేశించి రాణకెక్కిన క్రికెట్ హీరోల ఉత్థానపతనాలే అందుకొక నిదర్శనం. పాకిస్థాన్‌లో ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్ పార్లమెంటరీ మెజారిటీని కోల్పోగానే పదవి నుంచి నిష్క్రమించడం అనివార్యమయింది. మన పంజాబ్‌లో నవ్‌జోత్ సింగ్ సిద్ధూ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ పరాజయంతో ఆయనకీ అగత్యమేర్పడింది. పాకిస్థాన్, పంజాబ్ రాజకీయ సందర్భాలు పూర్తిగా విభిన్నమైనవి. అయితే ఇమ్రాన్, సిద్ధూల ప్రభవ ప్రాభవాలు, పతన పూర్వాపరాల మధ్య పోలికలు కొట్టొచ్చినట్టుగా కన్పిస్తాయి. మరింత విశేషమేమిటంటే క్రీడా క్షేత్రం పరిధిని దాటి ప్రజా జీవితంలో తమ విశిష్టతను సుప్రతిష్ఠితం చేసేందుకు ఆరాటపడేవారికి ఖాన్ సాహెబ్, సర్దార్జీల రాజకీయ అనుభవాలు విలువైన పాఠాలు చెబుతున్నాయి. తొలుత ఇమ్రాన్ ఖాన్ కథ చూద్దాం. ఆయన 2018లో పాకిస్థాన్ ప్రధానమంత్రి అయ్యారు. అపూర్వ జనసమ్మోహితుడు. ప్రత్యేకించి యువతరానికి సమున్నత స్ఫూర్తి. దశాబ్దాలుగా దేశ పాలనపై పెత్తనం చెలాయిస్తున్న కులీన కుటుంబాల, అవినీతిపరులైన అధికార గణం ప్రాబల్యాన్ని అంతమొందించి, 'నయా పాకిస్థాన్'ను నిర్మించేందుకు సంకల్పించిన సచ్చరిత్రుడు. సంప్రదాయ రాజకీయవేత్తలపై భ్రమలు కోల్పోయిన పాకిస్థాన్ ప్రజలు ఆయన వాగ్దానాన్ని విశ్వసించారు. తాము నిరీక్షిస్తున్న పాకిస్థాన్‌ను నిజం చేయగల నిస్వార్థ నేతగా ఇమ్రాన్ ఖాన్ పట్ల గౌరవాదరాలు వ్యక్తం చేశారు. సర్వ శక్తిమంతమైన పాకిస్థాన్ సైన్యం 'ఎంచుకొన్న నాయకుడు' అన్న నమ్మకం ప్రజల్లో పాదుకోవడం కూడా ఇమ్రాన్‌కు సకల పరిస్థితులను సుగమం చేసింది. ప్రజలు కోరుకొంటున్న ఇమ్రాన్‌ను అందలమెక్కిస్తే అధికార వ్యవస్థపై తమ నియంత్రణను మరింతగా బిగించవచ్చని సైనికాధికారులూ భావించారు. ఇంకేం కావాలి? పాకిస్థాన్ అధికార చదరంగంలో తిరుగులేని విజయ సూత్రం ప్రజల సుహృద్భావం, సైన్యం మద్దతు సమ్మిళితమే కాదూ? సరే, సిద్ధూ సర్దార్ విషయానికి వద్దాం. కాంగ్రెస్ పార్టీ ప్రథమ కుటుంబ సంపూర్ణ సహాయ సహకారాల ఆలంబనతో పంజాబ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సారథ్యాన్ని సిద్ధూ చేపట్టారు. సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా ఉన్న అనుభవజ్ఞుడైన రాజకీయ దురంధరుడినే గెంటివేసిన మూడు వర్గాల, ముప్పై మూడు ముఠాల పంజాబ్ పీసీసీలో నిర్ణయాత్మక పాత్ర సిద్ధూ సొంతమనే భరోసా కల్పించారు. సకల వేళల్లోనూ, సమస్త సందర్భాలలోనూ గాంధీలు వెన్నంటి ఉంటారనే భావనకు ప్రాచుర్యం కల్పించారు. ఆయన పదోన్నతికి సమ్మతి, సహేతుకత సమకూర్చేందుకు ప్రియాంక గాంధీ వాద్రాతో సంభాషిస్తున్న సిద్ధూ ఫోటోను విస్తృతంగా ప్రచారంలో పెట్టారు. ఇమ్రాన్ వలే, సిద్ధూ కూడా వ్యవస్థ వ్యతిరేకి. పెత్తందారులను నిలదీసిన సాహసికుడు. యథాతథ వాదం ఆయన స్వభావ విరుద్ధం. కుటుంబ కేంద్రిత, ధనాఢ్య రాజకీయాలను సవాల్ చేసిన ధీరుడు. మరీ ముఖ్యంగా జనాకర్షకుడు. పంజాబ్ భావి పాలకుడుగా ఇంటా బయటా వెలుగొందారు. కొద్ది నెలల క్రితం వరకూ ఎవరూ ఆపలేని, నిలువరించలేని విధంగా ఆయన పురోగమన ప్రస్థానం సాగింది. ఖాన్ సాహెబ్, సిద్ధూ సర్దార్ ఇరువురూ తమ రాజకీయాలకొక విలక్షణతను సంతరించారు. ప్రజలను అవినీతి నిర్మూలనా సంకల్పబద్ధులను చేశారు. మరి ఈ నాయక ద్వయం తాము ప్రేరేపించిన స్వప్నాలను సాకారం చేయలేదేమి? చేసిన వాగ్దానాలకు ఆచరణలో పరిపూర్ణత కల్పించలేదేమి? ఈ కీలక కర్తవ్యాలలో వారు ఎందుకు విఫలమయ్యారు? క్రికెట్ క్రీడా క్షేత్రానికి పూర్తిగా భిన్నమైన రంగంలో వ్యవహరించవలసి రావడమే అన్నది ఆ ప్రశ్నకు సంక్షిప్త సమాధానం. ముందుగా నిర్ణయించిన సూత్రాల ప్రకారం ఎవరైనా రాజకీయాలు నిర్వహించగలరా? అవును, రాజకీయ కార్యాచరణ పూర్తిగా, సంపూర్తిగా ఒక భిన్నమైన ఆట. రాజకీయవేత్తలు వినా అక్కడ అన్యులకు స్థానముండదు. క్రికెట్‌లో ఒక కెప్టెన్ లేదా స్టార్ క్రీడాకారుడు తన వ్యక్తిగత ప్రతిభాపాటవాలతో జట్టు విజయానికి అనితర సాధ్యంగా తోడ్పడగలడు. రాజకీయాలు క్రికెట్ కంటే జటిలమైనవి. రాజకీయ రంగంలో ఉండే వ్యక్తులు ఏకకాలంలో అనేక పనులు నిర్వర్తించవలసి ఉంటుంది. వివిధ పాత్రలు పోషించవలసి ఉంటుంది. భిన్న సమూహాల మధ్య స్నేహ వారధులు నిర్మించవలసి ఉంటుంది. సమష్టి శక్తిని ఇతోధికం చేయవలసి ఉంటుంది.. సంస్థాగత సామర్థ్యాలను పటిష్ఠపరచాలి. కేవలం వ్యక్తిగత అహాలను, ఉన్నతస్థితికి ఎదగాలనే గుప్త ఆకాంక్షను సంతృప్తిపరచుకోవడానికే పరిమితమయితే రాజకీయ విజయాలు మృగతృష్ణలే అవుతాయి. ఇమ్రాన్ ఖాన్, నవ్‌జోత్ సింగ్ సిద్ధూలిరువురూ ఒక విధంగా డొనాల్డ్ ట్రంప్ విధ్వంసకర రాజకీయ పాఠశాల పూర్వ విద్యార్థులు.. మహా ఆకర్షణీయమైన నేతలు. ఈ నాయకులు ఒక సంస్థ పట్ల చూపే విధేయత కంటే స్వార్థపర స్వప్రయోజనాలను నెరవేర్చుకునే విషయంలో తరచూ ప్రదర్శించే నిబద్ధతే ఘనమైనది! ఇమ్రాన్ తన రాజకీయ పక్షం తెహ్రీక్ -ఎ- ఇన్సాఫ్ 1996లో నెలకొల్పారు. పుట్టింది మొదలు అధినేత ఆరాధనకు పర్యాయపదంగా భాసిల్లిన రాజకీయ పక్షమది. నిజమే, క్రికెట్‌లో ఇమ్రాన్ ఒక ఐకాన్. క్రికెట్ అంటే వెర్రి అభిమానం చూపే పాకిస్థాన్‌కు తొలి, ఏకైక ప్రపంచ కప్ సాధించిన అద్వితీయ ఆటగాడు. క్రికెట్ క్రీడా జీవితం నుంచి విరమించుకున్న తరువాత దాతృత్వ కార్యకలాపాలకు ఆయన అంకితమయ్యారు. మాతృమూర్తి స్మారకార్థం అత్యాధునిక కేన్సర్ ఆసుపత్రిని అభివృద్ధిపరచిన వదాన్యుడు. ఇమ్రాన్ తనను తాను దైవ ప్రేరిత నాయకుడుగా భావించుకున్నారు. దైవమిచ్చిన నాయకుడుగా పాకిస్థాన్ ప్రజలు ఆయన్ని భావించారు. కాలం చెల్లిన సంప్రదాయాల భారం ఏమాత్రం లేకుండా సంక్షుభిత రాజకీయాల నుంచి పాకిస్థాన్‌ను గట్టెక్కించి, ఉద్ధరించగల సమర్థుడినని తనకుతానే ఆయన విశ్వసించారు. ఒక క్రికెటర్‌గా గానీ, ఒక రాజకీయవేత్తగా గానీ సిద్ధూ స్థాయి ఇమ్రాన్‌తో పోల్చడానికి వీలులేనిది. పలు సంవత్సరాల పాటు అనేకవ్యయ ప్రయాసలకు ఓర్చి తన పార్టీని ఇమ్రాన్ అభివృద్ధిపరచుకున్నారు. భారతీయ జనతా పార్టీ నుంచి భారత జాతీయ కాంగ్రెస్ లోకి ప్రవేశించిన నేత సిద్ధూ. అయితేనేమి, ఈ నిత్య వాగాడంబరుని స్వీయ భావన అతిశయితకు పరాకాష్ఠ. తానొక అవతార పురుషుడినని ఆయన దాదాపుగా భావిస్తారు. పాంచాళ భూమికి పట్టిన దుస్థితిని తొలగించి పంజాబ్‌కు ఒక మెరుగైన భవిష్యత్‌ను నిర్మించే బాధ్యతను భగవంతుడు తనకు అప్పగించాడని సిద్ధూ విశ్వసించారు. తన అనేకానేక ప్రసంగాలు, ఇంటర్వ్యూలలో అయన తన ఈ అతిశయితను నిరాలంకారంగా వ్యక్తం చేశారు. సిద్ధూ కాంగ్రెస్ నాయకుడు. అయితే కాంగ్రెస్ పార్టీ అనేది ఆయనకు అప్రధానమైనది. ఆ పార్టీలోని మూడు వర్గాలు, ముప్పై మూడు ముఠాలకు తాను అతీతుడినని ఆయన భావించారు. ముఖ్యమంత్రిని సైతం ఆయన ఖాతరు చేయలేదు. పంజాబ్ అంతిమ రక్షకుడిని తానేనని ఆయన అహంకరించారు. వయస్సు పైబడుతున్న ముఖ్యమంత్రి కెప్టెన్ అమరీందర్ సింగ్ నాయకత్వంపై తిరుగుబాటు ధ్వజాన్ని సిద్ధూ విజయవంతంగా ఎగురవేశారు. భగవంతుడు తనకు నిర్దేశించిన కాలం ఆసన్నమయిందని ఆయన పరిపూర్ణంగా నమ్మారు. ప్రజాస్వామ్యం ఒక సమష్టి పాలనా విధానం. నాయకుల వైయక్తిక విధానాలకు విధిగా పరిమితులు ఉంటాయి. ఉండి తీరాలి. ఈ సత్యాన్ని గుర్తించడంలో పాకిస్థాన్‌లో ఇమ్రాన్ ఖాన్, పంజాబ్‌లో సిద్ధూ విఫలమయ్యారు. ఇదే వారు చేసిన పొరపాటు. సంస్థాగత బంధాల కంటే వ్యష్టి వాదానికి ప్రాధాన్యమిచ్చారు. అమెరికాలో డొనాల్డ్ ట్రంప్ కూడా ఇదే తప్పు చేశారు. అధ్యక్ష ఎన్నికల తీర్పును తిరస్కరించమని ప్రజలను ట్రంప్ రెచ్చగొట్టారు. తద్వారా అమెరికా ప్రజాస్వామిక కోవెల కేపిటల్ హిల్‌పై హింసాత్మక అరాచకాన్ని సృష్టించారు. ఇమ్రాన్ ఖాన్ సైతం తనను పదవీచ్యుతిడ్ని చేసేందుకు 'విదేశీ కుట్ర' జరిగిందని, దానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేయాలని పాకిస్థాన్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. ముఖ్యమంత్రి పదవిలో తనను నియమించకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తికి గురైన సిద్ధూ అసెంబ్లీ ఎన్నికలు వచ్చేంతవరకు తన డిమాండ్లను నెరవేర్చని పక్షంలో పిసిసి అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తానని కాంగ్రెస్ అధిష్ఠానాన్ని బెదిరిస్తూనే ఉన్నారు. తమకు అన్యాయం జరిగిందని ఆరోపించే క్రమంలో ఈ ముగ్గురు నాయకులూ తమను తామే వంచించుకున్నారని చెప్పక తప్పదు. వెనక్కి వెళ్లలేని, భిన్నంగా ఆలోచించలేని పరిస్థితిని కల్పించుకున్నారు. తనకు విజయావకాశాలు ఏమాత్రం లేని అమెరికా అధ్యక్ష పదవీ ఎన్నికలో తొలిసారి ట్రంప్ విజయం సాధించిన మాట నిజమే. అయితే రిపబ్లికన్ పార్టీ సంస్థాగత మద్దతు లేకుండా ఆయన ఈ విజయాన్ని సాధించగలిగేవారేనా? పాకిస్థాన్ ప్రజలకు తాను ఆరాధ్యనీయుడేకావచ్చు గానీ దేశ రాజకీయ వ్యవహారాల అంతిమ నిర్ణేత అయిన సైన్యం నిర్దేశాలను పాటించి తీరడంపైనే తన మనుగడ ఆధారపడి ఉందనే సత్యాన్ని ఇమ్రాన్ విస్మరించారు. తన భవిష్యత్తు పూర్తిగా కాంగ్రెస్ పార్టీతో ముడివడి ఉందన్న సత్యాన్ని సిద్ధూ పూర్తిగా మరచిపోయారు. ఈ వాస్తవాలు చెబుతున్నదేమిటి? వ్యక్తి కేంద్రిత, వ్యక్తి ఆధారిత రాజకీయాలకు పరిమితులు ఉన్నాయి. ఈ సత్యాన్ని మనం గుర్తించి తీరాలి. నాయకుల వ్యక్తిగత ఆకర్షణలపై ఆధారపడి ప్రజాస్వామిక నిరోధ సమతౌల్యాలను అలక్ష్యం చేస్తున్న రాజకీయాలను అదుపులో ఉంచితీరాలి. ప్రజాకర్షక నాయకుల ఉత్థానంతో రాజకీయ వ్యవస్థలో కొత్త ఆలోచనలు, ఆచరణలు ప్రాధాన్యం పొందుతాయి. అయితే ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో విఫలమవుతున్న నాయకులు రాజకీయవేత్తలలో ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయడం ద్వారా ప్రజాస్వామ్యన్ని మరింత దుర్బల పరుస్తున్నారు. ఒక నాయకుడి రాజకీయ జీవితం ముగిసిపోయిందని ఏ దశలోనైనా నిశ్చితంగా చెప్పడం ఎంతమాత్రం సమంజసం కాదు. అయితే ఇమ్రాన్ ఖాన్, నవ్‌జోత్ సింగ్ సిద్ధూలు తమ తప్పటడుగుల మూలంగానే రాజకీయ పతనానికి లోనయ్యారు. తద్వారా భవిష్యత్తులో మరే క్రీడాయోధుడూ రాజకీయరంగంలో ప్రవేశించడాన్ని మరింత క్లిష్టతరం చేశారు. అటు పాకిస్థాన్ లోనూ ఇటు భారత్ లోనూ కొత్త రాజకీయ నాయకులు, కొత్త భావాలు అవసరమైన తరుణంలో ఇటువంటి పరిస్థితులు ఏర్పడడం చాలా శోచనీయం.

# సెమటపద్యం

నెత్తిమీద మాయారక మునుపే
గాసముండి
గొడ్డుసాకిరీజేసి బత్కంత మట్టిపాలైన
మానాన్న
ఇప్పటికీ భూతల్లి రుణమెట్లాదీర్చాల్నో
ఆలోచిస్తడు.
ఒండుమట్టికోసం కోడికూతకు ముందే
ఎద్దులకొట్టంలో ఎన్నెలై పొడుస్తాడు మా
నాయిన.
కొట్టంలోనే మాసారి తెగిన పగ్గంపేనుకొని
గుంజకు తగిలించిన సెలకాలను భుజంపై
ఏసుకోని
బండెద్దులుగట్టుకొని ఆకలిరాగమొకటి
ఎత్తుకుంటాడు.
కరిగేటులో ఎద్దుకాలిరిగిన
తుమ్మముల్లునుజి
కొనగోటికందకుంటే మునిపంటితోదీసి
ఎద్దులు నాబిడ్డలేనని యదపై
చేయ్యేసుకొని మురిసిపోయే
పొద్దుపొడుపు నవ్వు మా నాయిన.
చెరువు మట్టిని గంపలతో ఎత్తి
మట్టిపెడ్డలను బువ్వముద్దలుగా
సూసుకుంటాడు
బండి బండికో ముసలితాత కూతేస్తుంటే
ఎక్కడ లేని ఊపుతో ఊరౌతలి కుక్క
బండి మండిగపు నీడపాటులో సేదతీర్తది.
పెద్దగట్టు యాపమానుగుట్ట
కొచ్చగట్టు దుప్పరాయిగుట్ట
తుమ్మసానికుంట
ఏ గుట్టనడిగిన ఏ కుంటనడిగిన
పసులుగాసి నెత్తిమీద సద్దిబెట్టుకొని
నడిసిన
బత్కును ఏ రాయినడిగిన
రాతిగుట్టలన్నీ చరిత్ర చిహ్నాలైతాయి.
కట్టుకపోయిన సద్ది
తుమ్మకొమ్మకు తగిలిస్తే
పడమటి గాలికి ఊగూగి
కూరబువ్వ సింతొక్కంత కలిసిపోయినా
కడుపుల ఆకలి కరాళనృత్యం చేసినా
కంటనీరు ఎరుగకుండా
కమ్మటినీళ్ళు తాగి కష్టజీవిగా
మారిపోతాడు.
ఆకలాపుకోలేక సద్దిముడిని ఇప్పుకోని
ఎంగిలిచేసి సగం తినేసిన
తినేటప్పుడు కుక్కకొక రొట్టెముర్క ఇసిరేసి
జీవితాన్ని ఎలా బత్కలో
ఈ ప్రపంచానికి గుణపాఠమై
పంటసేన్లో అసలైన
సెమట పద్యమై నిలిచిపోతాడు మా
నాయిన.

**అవనిశ్రీ**

## నిజమైన దళితుల హక్కులు కాపాడాలి



ప్రజాపాలన కొడంగల్ ప్రతినిధి మార్చి 08:క్రైస్తవంలోకి మారి రిజర్వేషన్లు అనుభవిస్తున్న వారికి వ్యతిరేకంగా పోరాడుతూ నిజమైన దళితుల హక్కులు కాపాడుతూ వారికి అండగా ఉండేందుకు అహర్నిశలు కృషిచేసిన జాతీయ SC రిజర్వేషన్ పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు కర్నే శ్రీశైలం అన్నగారి మరణం హిందూ సమాజానికి తీరనిలోటు.రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లు కాపాడేందుకు ఎంతో కృషి చేశారని కుల నిర్మూలన పోరాట సమితి నాయకులు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మృతి తీరని లోటని, ఆత్మకు శాంతి కలగాలని ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు.

## హీరో అల్లు అర్జున్ జన్మదినం సందర్భంగా పిల్లలకు టిఫిన్ బాక్సులు పంపిణీ



మేడిపల్లి, ఏప్రిల్ 8 (ప్రజాపాలన ప్రతినిధి) : ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ జన్మదిన వేడుకలను ఉప్పల్లో అల్లుఅర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం రవి కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకుని అల్లుఅర్జున్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గడ్డం రవి కుమార్ పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అంగన్ వాడీ పిల్లలకు టిఫిన్ బాక్సులు పంపిణీ చేశారు. పుష్పా సినిమాతో ఇండస్ట్రియల్ రికార్డులను తిరగరాసిన ఐకాన్ స్టార్ అల్లు అర్జున్. ఇంకా మంచి సినిమాలు తీయాలని ఇండస్ట్రియల్ రికార్డులు బద్దలు కొట్టాలని గడ్డం రవికుమార్ ఆకాంక్షించారు. తమ అభిమాన నటుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని భగవంతుని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ కృష్ణప్రియ, నరేష్, చిన్నారావు, సుధాకర్, శంకర్, చాంద్ భాషా, సాయి, సంతోష్, భాను, పెద్ద బాబు, వంశీ, భాస్కర్, శివ వేణు దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కొడంగల్ మున్సిపాలిటీలో టీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు నిరసన



ప్రజాపాలన కొడంగల్ ప్రతినిధి ఏప్రిల్ 08:కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో రైతు పండించిన యాసంగి పంటను కొనుగోలు చేయాలని నల్ల జెండాలను ఇళ్ల పై ఎగురవేసి, నల్ల జెండాలతో రైతులతో కలిసి బైక్ ర్యాలీ లో పాల్గొనడం జరిగింది.శుక్రవరం కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అధ్వర్యం లో టీఆర్ ఎస్ శ్రేణులు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు నుంచీ అంబేద్కర్ చౌరస్తా మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించారు.వారి ధాన్యాన్ని కేంద్రమే కనుకోలు చేయాలన్నారు,లేకుంటే కేంద్రప్రభుత్వం మళ్లీ తెలంగాణ ఉద్యమాన్ని చూస్తుంది అని పట్నం నరేందర్ రెడ్డి మాట్లాడారు.నిరసనలో యువనాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ ముఖ్యమంత్రి పిలుపుమేరకు వరి ధాన్యాన్ని వెంటనే కేంద్రం కొనాలని తెలంగాణ రైతులు నల్లబ్యాడ్జీలతో నిరసన



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 8 ప్రజాపాలన ప్రతినిధి : ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో లో మున్సిపల్ పరిధిలో మండలాల వివిధ గ్రామాల ఇంటింటికి నల్ల బ్యాడ్జీలు పెట్టి నిరసన వ్యక్తం చేసిన రైతులు యాసంగి వరి ధాన్యం కొనుగోలు చేయకపోతే కేంద్ర ప్రభుత్వాన్ని దిగ్బంధిస్తామని రాష్ట్రంలో ఉన్న నిరసనలు వ్యక్తం చేశారు వివిధ రాష్ట్రాల్లో పండగను సునాయాసంగా జరుగుతున్న తెలంగాణలో మాత్రం రైతులకు ఇక్కట్లు కేంద్ర ప్రభుత్వం శశిధర అంటుందని రైతులు కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు ఇకనైనా కేంద్ర ప్రభుత్వం కళ్లు తెరచి మిగతా రాష్ట్రాలలో యాసంగి వరి ధాన్యం ఏ విధంగా కొనుగోలు చేశారు అలాగే తెలంగాణలో రాష్ట్ర ప్రజల దగ్గర వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ స్రవంతి చందు, వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, నియోజవర్గం మండల అధ్యక్ష కార్యదర్శులు, మున్సిపల్ అధ్యక్ష కార్యదర్శులు, యువజన విభాగ నాయకులు టిఆర్ఎస్వి నాయకులు, పార్టీ కార్యకర్తలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నర్సీలలో మొక్కలను లక్ష్యం మేరకు సిద్ధం చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్




వికారాబాద్ బ్యూరో 08 ఏప్రిల్ ప్రజాపాలన : హరితహారం కార్యక్రమంలో భాగంగా జూన్ మాసం వరకు అవసరమైన మొక్కలను నర్సరీలలో లక్ష్యం మేరకు సిద్ధం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్ ఎంపీడీఓలను ఆదేశించారు. శుక్రవారం స్థానిక డిపిఆర్సి భవనములో హరితహారం నర్సరీల నిర్వహణ, ఇంకుడు గుంతలు, గ్రామ పంచాయతీలలో చేత్త సేకరణ తదితర అంశాలపై ఎంపీడీఓ, ఎంపీవో లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మోతిలాల్ మాట్లాడుతూ, హరితహారంలో భాగంగా జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు పెంచాలన్నారు. గ్రామ కార్యదర్శులు పూర్తి బాధ్యతతో నర్సరీలను నిర్వహించాలని సూచించారు. ఎంపీడీఓలు ప్రతిరోజు క్షేత్ర స్థాయిలో పర్యటించి నర్సరీలను పరిశీలించాలని సూచించారు. నర్సరీలలో ఖాళీ బ్యాగులు కనిపించవద్దని ఆదేశించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున మొక్కలను సంరక్షించేందుకు ప్రతి రోజు మొక్కలకు నీరు పెట్టాలని, నర్సరీలకు గ్రీన్ షెడ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. నర్సరీల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకంలో భాగంగా నిర్వహించు పనులకు కూలిలను అధిక సంఖ్యలో హాజరయ్యేలా చూడాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీకి కనీసం 50 నుండి 100 మంది ఉపాధి కూలిలను నియమించి పనులు కల్పించాలని అయన తెలిపారు. ఉపాధి హామీలో వంద రోజులు పని పూర్తి చేసుకున్న కుటుంబాలలోని అర్హులైన వారికి ప్రభుత్వం ఉన్నతి పథకం ద్వారా ప్రత్యేక శిక్షణ కల్పించి ఉపాధి అవకాశాలు కల్పించుటకు నిర్ణంచడం జరిగిందన్నారు. ప్రతి ఒక్క మండలం నుండి కనీసం 10 మందిని ఎంపిక చేయాలని ఎంపీడీఓ లను ఆదేశించారు. శిక్షణలో భాగంగా ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పించడం జరుగుతుందన్నారు. అర్హులైన వరి ఎంపిక కొరకు ఎంపీడీఓలు ఎంపీవో లు క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రత్యేక చొరువ చూపాలన్నారు. అన్ని గ్రామ పంచాయతీలలో ప్రతి రోజు ఇంటింటి నుండి తడి, పొడి చేత్త సేకరణ సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. గ్రామ కార్యదర్శులు పూర్తి బాధ్యతతో గ్రామాలలో ఉదయాన్నే విధులకు హాజరై ఇట్టి పనులను పర్యవేక్షించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వివిధ శాఖలలో 80 వేల ఉద్యోగాల భర్తీ కొరకు నోటిఫికేషన్లు జారీ చేస్తున్నందున జిల్లాలోని యస్సి, యస్టీ, బిసి సంక్షేమ శాఖల ద్వారా ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించనున్నందున ఎంపీడీఓలు తమ మండలాలలో నిరుద్యోగ యువతకు తెలియపరచి ఇట్టి అవకాశం సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ జానకి రెడ్డి, డి ఆర్ డి ఓ కృష్ణన్, డీపీవో మల్లారెడ్డి, అన్ని మండలాల ఎంపీడీఓలు, ఎంపీవోలు పాల్గొన్నారు.

**ప్రజాపాలన దినపత్రికలో 7/4/2022 న "ఆకుల విజయ రాకతో సనత్ నగర్ బీజేపీ లో మారుతున్న సమీకరణాలు" వార్తలో ప్రచురించిన ఫోటో అవాస్తవం.ప్రచురించవలసిన ఫోటో కు బదులుగా వేరే ఫోటో ప్రచురితమైనది.ఈ ఫోటో వల్ల ఇతరుల మనోభావాలకు ఇబ్బంది కలిగి ఉంటే క్షంతవ్యులం.**

## ఉచిత శిక్షణ కొరకు అభ్యర్థుల ఎంపిక

### వికారాబాద్ జిల్లా కలెక్టర్ నిఖిల



వికారాబాద్ బ్యూరో 0 8 ఏప్రిల్ ప్రజాపాలన : బిసి సంక్షేమ శాఖ ద్వారా పోటీ పరీక్షలకు ముందస్తు తయారీ గురించి ఉచితంగా శిక్షణ ఇచ్చుటకు అభ్యర్థులను ఎంపిక చేయనున్నామని జిల్లా కలెక్టర్ నిఖిల శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ వికారాబాద్ జిల్లా ఆధ్వర్యంలో తెలంగాణ బీసీ స్టడీ సర్కిల్ మరియు స్టడీ సెంటర్ల ద్వారా తెలంగాణ లో మొత్తం 1.25 లక్షల అభ్యర్థులను ఎంపిక చేసే ప్రవేశ పరీక్ష కోసం 16 బి.సి స్టడీ సర్కిల్ల ద్వారా 25000 మందికి నేరుగా మరో 50000 మందికి హైబ్రిడ్ మోడ్ (ఆన్ లైన్ / ఆఫ్ లైన్ విధానం లో ) మరియు 103 బి సి స్టడీ సెంటర్ల ద్వారా ఒక్కో దాంట్లో 500 మందికి తగ్గకుండా 50000 ల మందికి శిక్షణ ఇవ్వడానికి అభ్యర్థులను ఎంపిక చేయడానికి ఈ నెల 16 న ఉదయం 11.00 నుండి 12.30 వరకు ఆన్ లైన్ లో ప్రవేశ పరీక్షా వుంటుంది. దీని కోసం ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్ ప్రారంభమైనదని జిల్లా కలెక్టర్ నిఖిల ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 16.04.2022 ఉదయం 10 గంటల వరకు https://tsbcstudycircle.cgg.gov.in/FirstPage.do నందు నమోదు చేసుకోవడానికి అవకాశం కలదు మరియు మార్కుల ఆధారంగా అభ్యర్థులకు ఏ ఉద్యోగం కోసం కోచింగ్ ఇవ్వాలో నిర్ణఇంచడం జరుగుతుంది మరియు అధిక మార్కులు సాధించిన వారిని గ్రూప్ – 1 శిక్షణకు ఎంపిక చేసి మెటీరియల్ తో పాటు నెలకు రూ.5000/- చొప్పున ఆరు నెలలు పాటు స్టైఫండ్ ఇవ్వడం జరుగుతుంది మిగితా వారిని మెరిట్ ఆధారంగా గ్రూప్ కానిస్టేబుల్ మరియు ఎస్సై వంటి శిక్షణలకు ఎంపిక చేయడం జరుగుతుంది వీరికి 3 నెలల శిక్షణలో నెలకు రూ.2000/- చొప్పున మూడు నెలలు స్టైఫండ్ ఇవ్వడం జరుగుతుంది అలాగే కుటుంబ వార్షిక ఆదాయం 5 లక్షల లోపు. బిసి సంక్షేమ శాఖ అందించే శిక్షణలో బిసి లకు 75 శాతం , ఎస్సిలకు 10 శాతం , ఎస్టి లకు 5 శాతం ఈ బి సి లకు 5 శాతం మరియు మైనరిటిలకు 5 శాతం రిజర్వేషన్ కల్పించడం జరుగుతుంది.ఈ నెల 20 నుండి శిక్షణ తరగతులు ప్రారంబించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కావున ఆసక్తి మరియు అర్హత కలిగిన వికారాబాద్ జిల్లాకు చెందిన యువతీ యువకులు తమ దరఖాస్తు https://tsbcstudycircle.cgg.gov.in/FirstPage.do ద్వార తేది : 16.04.2022 ఉదయం 10:00 గం..లోపు సమర్పించాల్సిందిగా జిల్లా కలెక్టర్ శ్రీమతి నిఖిల గారు ఒక ప్రకటనలో తెలిపారు.మరిన్ని వివరాలకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి శ్రీ.కే.ఉపేందర్ గారి ని 9908306332 సంప్రదించగలరు.

## పోలీస్ స్టేషన్లో వ్యక్తి ఆత్మహత్యాయత్నం

బోనకల్ , ఏప్రిల్ 8 ప్రజా పాలన ప్రతినిధి: పోలీస్ స్టేషన్ లో ఓ వ్యక్తి లాకప్ లో ఫినాయిల్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన బోనకల్లు పోలీస్ స్టేషన్ లో గురువారం రాత్రి చోటు చేసుకుంది. మండల పరిధిలోని రా పల్లి గ్రామానికి చెందిన బోలెం విజయ్ కృష్ణ (15) రోజుల క్రితం సీతానగరం గ్రామంలో గల తన చిన్నమ్మ ఇంట్లో దొంగతనానికి పాల్పడినట్లు చిన్నమ్మ బోలెం లక్ష్మి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. బోలెం లక్ష్మి ఆమె కూతురు శ్రావణి ప్రతిరోజు కూలి పనులకు వెళ్తుంటారు. 15 రోజుల క్రితం విజయ్ కృష్ణ తన పిన్ని కూతురైన శ్రావణి దగ్గరికి వెళ్లి నీ ఆధార్ కార్డు కావాలని అడిగాడు దీంతో శ్రావణి విజయ కృష్ణ ముందే డబ్బా తీసుకువచ్చి తన ఆధార్ కార్డు అతనికి కి ఇచ్చింది. డబ్బాలో నగదు బంగారపు వస్తువులు ఉండటాన్ని విజయకృష్ణ గమనించాడు. మళ్ళీ చిన్నమ్మ ఇంటికి మరుసటి రోజు చిన్నమ్మ కూతురు శ్రావణి ఇంటి దగ్గరే ఉంది. రెండవ రోజు తల్లి లక్ష్మి తోపాటు శ్రావణి కూడా పనికి వెళ్ళింది. గమనించిన విజయ కృష్ణ పట్టపగలు తాళం పగలకొట్టి ఇంట్లోకి ప్రవేశించాడు. ఆ డబ్బా లో గల పది వేల రూపాయల నగదు, మాటీలు, బుట్ట జోడు దోచుకున్నాడు. సాయంత్రానికి ఇంటికి వచ్చిన లక్ష్మీ పెట్టిన చోట డబ్బా లేకపోవడంతో కూతురుని అడిగింది. దీంతో ఇద్దరూ కలిసి ఇంట్లో వెతకగా డబ్బా దొరికింది. కానీ అందులో గల మాటీలు బుట్ట జోడు పది వేల రూపాయల నగదు కనిపించలేదు. దీంతో లక్ష్మీ అనుమానంతో విజయ్ కృష్ణ పై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. పోలీస్ స్టేషన్లో తన ఫిర్యాదును పట్టించుకోవడంలేదని లక్ష్మి ఏసిపిని కలిసి తన గోడు విన్నవించుకుంది. ఏసీపి న్యాయం చేస్తామని అన్నారు. బోనకల్ ఎస్ఐ తేజ కవిత విజయ్ కృష్ణ స్థానిక పోలీస్ స్టేషన్కు విచారణ నిమిత్తం తీసుకువచ్చారు. తను చోరీకి పాల్పడినట్లు అంగీకరించినట్లు తెలిసింది. విజయ్ కృష్ణ భార్య తల్లి రమణ గురువారం పోలీస్ స్టేషన్ కు వచ్చారు. దొంగతనం కేసులో నిందితుడిని విచారణకు పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చారు. కేసు నుంచి బయటపడేందుకే విజయ్ కృష్ణ తల్లి స్వయంగా పెనాయిల్ డబ్బా తీసుకువచ్చి పోలీస్ స్టేషన్ లాకప్ లో ఉన్న కుమారునికి అందించింది. దీంతో ఆ వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు సమాచారం.కేసు నుంచి బయటపడేందుకు తల్లి రమణ ఓ డ్రామాకు తెరలేపింది. పోలీస్ స్టేషన్ కు వచ్చేటప్పుడే రమణ చీప్ నిక్కర్ మద్యం బాటిల్ లో కొంత పినాయిల్ తీసుకొని పోలీస్ స్టేషన్ కు వచ్చింది. విజయ్ కృష్ణ ను లాకప్లో లో ఉంచారు. ఇదే అదునుగా భావించిన తల్లి వెంట తీసుకు వచ్చిన పినాయిల్ బాటిల్ ను విజయ కృష్ణ కు ఇచ్చింది. వెంటనే విజయకృష్ణ ఆ బాటిల్లో ఉన్న పినాయిల్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వెంటనే పోలీసులు 108 ద్వారా ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

## ఉద్యోగ సాధనలో అవాంతరాలను అధిగమించండి



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 8 ప్రజాపాలన ప్రతినిధి : ప్రభుత్వ ఉద్యోగ సాధనలో ప్రధాన అవాంతరాలుగా అదే ఉన్న సెల్ ఫోన్ టీవీ సినిమా హిందీ వినోదాలకు దూరంగా ఉండి అవరోధాలను అధిగమించి చాలని జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు ఎం కార్పొరేషన్ ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగులుగా శిక్షణ తరగతులకు శుక్రవారం ప్రారంభమైంది శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అభ్యర్థుల గురించి మాట్లాడుతూ 18 వేల ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది అని చెప్పారు. బీఈడీ పూర్తి చేసిన విద్యార్థులకు బీఈడీ పూర్తి చేసిన విద్యార్థులకు ఎస్ జి టి పోస్టులకు అభ్యర్థులుగా నిబంధనలు సవరించిలాని అన్నారు టిటిసి ఫైనలియర్ విద్యార్థులు కూడా అర్థం కలిగించాలని అభ్యర్థుల వయసు నిబంధనలు కూడా సవరించాలని ఎమ్మెల్యే గుర్తుచేశారు జిల్లాలో 90 శాతం ఉద్యోగాలు స్థానికులకు దక్కే విధంగా కెసిఆర్ ప్రభుత్వం చట్టపరమైన చర్యలు చేపట్టి స్థానికులకు న్యాయం జరిగేలా చేసిందని తెలిపారు డీఎస్సీ లతోపాటు ఆరువేల గురుకుల టీచర్ల ఖాళీలను కూడా భర్తీ చేయనున్నారు ఈ సువర్ణ అవకాశాన్ని ఉపాధ్యాయ శిక్షణ పొందే అభ్యర్థులను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సత్తి వెంకట రమణ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ వెంకట రెడ్డి ఫౌండేషన్ కార్యదర్శి రాజు ఎం కె ఆర్ అధ్యాపక బృందం నవీన్ గణేష్ పౌండేషన్ సభ్యులు ఎం విజయ్ కుమార్ నాని భగీరథ వంశీ సురేష్ ఎస్ ఐ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి పేదలకు వరం లాంటిది

### కార్పొరేటర్ బండి రమ్య సతీష్ గౌడ్



మేడిపల్లి, ఏప్రిల్ 8 (ప్రజాపాలన ప్రతినిధి):సీఎం సహాయనిధి పేద ప్రజలకు వరం లాంటిదని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్16వ డివిజన్ కార్పొరేటర్ బండి రమ్య సతీష్ గౌడ్ పేర్కొన్నారు. ఈ మేరకు డివిజన్లోని విష్ణుపురి కాలానికి చెందిన కె గోపాల్ కు సీఎం సహాయనిధి నుండి మంజూరైన రూ 36 వేల చెక్కును కార్పొరేటర్ బండి రమ్య సతీష్ గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి మల్లారెడ్డి, మేయర్, డిప్యూటీ మేయర్లకు ప్రత్యేక ధన్యవాదాల్ను తెలియజేశారు.

## బిఎస్పి పార్టీని మరింత పటిష్టం చేస్తాం



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 8 ప్రజాపాలన ప్రతినిధి : నియోజకవర్గం తుర్కయంజాల్ మున్సిపాలిటీ గ్రామానికి చెందిన మేదరి కుమార్ ని మున్సిపాలిటీ ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు పార్టీ నిబంధన నియామకాలకు అనుగుణంగా పని చేస్తానని పార్టీని బలోపేతం చేయాడం కృషి చేస్తానని ఆయన అన్నారు బీఎస్పీ పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లి ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో అసెంబ్లీ కాంసెన్సీ ని ఎమ్మెల్యే చూడాలని కెసిఆర్ ప్రభుత్వం చేస్తున్న విధివిధానాలపై ఖండిస్తూ రేపు రాబోయే రోజుల్లో బీఎస్పీ పార్టీ ని మరింత ప్రతిష్ట చేయడం కోసం కృషి చేస్తానని కుమార్ అన్నారు గ్యార మల్లేష్ ఆధ్వర్యంలో పార్టీలోకి ఆహ్వానించి వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో బి ఎస్ పి పార్టీ నాయకులు బాబు,పట్నం రమేష్, రవి, రాజు, శ్యామ్ మైసయ్య, ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# పల్లె ప్రగతిని పకడ్బందీగా అమలు చేయాలి

**వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**





వికారాబాద్ బ్యూరో 08 ఏప్రిల్ ప్రజాపాలన : పల్లె ప్రగతిని పకడ్బందీగా అమలు చేయాలని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ ఆనంద్ సూచించారు. శుక్రవారం వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ''మీతో నేను'' కార్యక్రమంలో భాగంగా మోమిన్ పేట్ మండల పరిధిలోని మేకవనంపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మేకవనంపల్లి గ్రామంలో వ్యక్తుల మధ్య తగాదాలు ఉండి పాడుబడ్డ ఇండ్లు అలాగే ఉండటం సరైంది కాదని, పల్లె ప్రగతి పకడ్బందీగా అమలు చేసి పాడుబడ్డ ఇళ్లను వెంటనే తొలగించాలని మండల ప్రజాపరిషత్ అధికారులను, గ్రామ పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. నంది వాగు ఎడమ కాలువ నుండి మేకవనంపల్లి వరకు రైతుల పంట పొలాలకు సాగు నీరు అందించాలని, కాలువ పొడైన వద్ద నిర్మాణం చేసి వెంటనే సాగునీరు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామంలో రోడ్ల నిర్మాణం గ్రామపంచాయతీ పనులు చక్కగా జరగడంతో లిగ్రామ సర్పంచ్ శశిధర్ రెడ్డిని అభినందించారు. లి మిషన్ భగీరథ మంచి నీరు ప్రతి ఇంటికి అందించాలని, పాత మంచినీటి ట్యాంక్ శిథిలావస్థలో ఉండటంతో నూతన ట్యాంక్ నిర్మాణం కోసం చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో ఒక వార్డులో థర్డ్ వైర్ ఏర్పాటు చేసి, కాలనీలలో స్థంభాలు ఏర్పాటు చేసిన వాటికీ విద్యుత్ వైర్లను ఏర్పాటు చేయాలన్నారు, లో ఒల్టేజ్ సమస్యను పరిష్కరించాలన్నారు, మేకవనంపల్లి తండాలో విద్యుత్ సమస్యలు లేకుండా చేయాలన్నారు. గ్రామంలో పెన్షన్ లు గ్రామపంచాయతీ వద్దనే ఇవ్వాలని, సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆశా వర్కర్ రాజేశ్వరి మంచి సేవలు అందించినందున బెస్ట్ ఎంప్లాయ్ అవార్డు వచ్చినందున వారిని అభినందించారు. పంట పొలాలకు వెళ్ళడానికి పార్మేషన్ రోడ్డు నిర్మాణానికి కృషి చేయాలని గ్రామ సర్పంచ్ శశిధర్ రెడ్డిని ఆదేశించారు. రైతు వేదికలో వారానికి ఒకసారి ఎఈఓ లు రైతులకు అందుబాటులో ఉండి వారి సేవలు అందించాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. గ్రామంలో ప్రతీ ఒక్క ఇంటికి మరుగుదొడ్లు నిర్మించుకొని వాడుకలో ఉంచాలని, నిర్మించుకోని వారు మరుగుదొడ్ల నిర్మాణం చేసుకునేలా ప్రజలకు సూచించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మేకవనంపల్లి పిఎన్ఎస్ చైర్మన్ పట్లోళ్ళ అంజిరెడ్డి, జడ్పి వైస్ చైర్మన్ విజయ్ కుమార్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దబ్బని వెంకట్, కార్యదర్శి శ్రావణి, ఉప సర్పంచ్ క్రిష్ణ, ఎంపిటిసి గోవర్ధన్ రెడ్డి, వార్డు మెంబర్లు, ఎంపిడిఓ శైలజ, ఎంపిఓ యాదగిరి, ఎఈఓ చంద్రిక, పిఆర్ ఎఈ ప్రణీత్, లైన్ మెన్లు మాణిక్యం, శివ, అంగన్ వాడి టీచర్ లక్ష్మి, సుజాత, ఆశవర్కర్లు రాజేశ్వరి, లావణ్య, ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు కార్యకర్తలు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## నల్ల ఝుండాలతో నిరసన



ప్రజాపాలన కొడంగల్ ప్రతినిధి మార్చి 08:వరీ ధాన్యం కొనుగోలు చేయాలని టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసనలు కొనసాగుతున్నాయి. కొడంగల్ మండల పరిధిలోని చిన్న నందిగామ గ్రామంలో శుక్రవారం సర్పంచ్ సావిత్రమ్మ సాయిలు, పిఏసిఎస్ డైరక్టర్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు గ్రామంలోని ప్రతి ఇంటిపై నల్లజెండాలను ఎగురవేసి నిరసన తెలిపారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

**బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు**

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | అమీర్‌పేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 8688810293 |
| రత్నకిషోర్ నంద్రు | ఎర్రుపాలెం | 8142196692 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| బాబురావు గొండ్ల | తల్లాడ మండలం | 9848236015 |
| వై.నర్సింహులు | తాండూరు | 7207677049 |
| డి.ప్రవీణ్ కుమార్ | కొడంగల్ | 9666027635 |
| టి.సురేష్ చారీ | ఆసిఫాబాద్ | 9000983108 |
| డి.భాస్కర్ | బెల్లంపల్లి | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | జన్నారం రూరల్ | 9493314399 |


## తెలుగుదేశం పార్టీ 40 వసంతాల సందర్భంగా పట్టణ అధ్యక్షుడు మల్లాది హనుమంతరావు ఆర్థిక సాయంతో చలివేంద్ర ప్రారంభోత్సవం



మధిర ఏప్రిల్ 8 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం నాడు పట్టణతెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఉచిత చలివేంద్ర కార్యక్రమం ప్రారంభించారు ఈ కార్యక్రమానికి తెలుగుదేశం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామనాథం కృష్ణప్రసాద్ వార్డ్ కౌన్సిలర్ విజయమ్మ కలిసి ఇ స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఎదుట తెలుగుదేశం ఉచిత చలివేంద్రం ప్రారంభించారు అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమం చేసినందుకు పట్టణాధ్యక్షుడు మల్లాది హనుమంతరావు అభినందలు చెప్తూ ప్రజలకు అన్ని వర్గాల నాయకులకు తెలుగుదేశం పార్టీ పేదల పక్షాన పోరాడే పార్టీని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుయువత ఆధ్వర్యంలో పట్టణ, అధ్యక్షులుమల్లాదిహనుమంతరావుసహకారంతోమధిర తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన చలివేంద్రం"ని ప్రారంభించిన ముఖ్య అతిధులు టీటీడీపీ ఉపాధ్యక్షులు డా.వాసిరెడ్డి రామనాధం మరియు లిశ్రీ పుతుంబాక కృష్ణప్రసాద్ టీడీపీ కౌన్సిలర్లువంకాయలపాటినాగేశ్వరరావు, విజయమ్మ,సులోచన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శేఖర్ బాబు , మధిర నియోజకవర్గ తెలుగు యువత యలమంచి శివ చౌదరి,అనుముల సతీష్,గుమ్మ ప్రశాంత్,తాళ్లూరి శ్రీను,సామినేని శ్రీకాంత్,వూట్ల నవీన్,వడ్లముడి సాయి,కాశి, కొండ,దేవభక్తుని వెంకట్,మేడ వెంకటేశ్వరరావు, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థి పోరాటాల పోరు కెరటం కామ్రేడ్ జార్జి రెడ్డి..



పాలేరు ఏప్రిల్ 8 ప్రజాపాలన ప్రతినిధి :ప్రపంచ వ్యాప్తంగా ఉరకలెత్తిన ఫ్రెంచి విప్లవాల చైతన్యంతో జార్జి ఆ స్ఫూర్తి తోనే ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా విద్యార్థి ఉద్యమ నిర్మాణానికి పూనుకున్నాడు అని,విద్యార్థి పోరాటాలలో జార్జి ఒక సంకేతంగా నినాదంగా ఉంటాడని పి డి యస్ యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి యన్.ఆజాద్ అన్నారు. ఈరోజు విద్యార్థుల ప్రియతమ నాయకుడు జార్జిరెడ్డి 50 వ వర్ధంతి సందర్భంగా పి డి యస్ యూ పాలేరు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో జార్జి రెడ్డి వర్ధంతి సభ ను కూసుమంచి మండల కేంద్రంలోని జే వి ఆర్ డిగ్రీ కళాశాల లో నిర్వహించడం జరిగింది. చిత్రపట జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ కామ్రేడ్ జార్జి రెడ్డి విప్లవ విద్యార్థి ఉద్యమ నిర్మాణ క్రమంలో విద్యారంగ సమస్యలను సామాజిక సమస్యల తో అనుసంధానం చేసి సామాజిక మార్పులో విద్యార్థుల పాత్ర ఏవిధంగా ఉండాలి అనే స్పష్టత ను ప్రకటించి విద్యార్ది ఉద్యమాలు నడిపాడని వారు అన్నారు. విద్యార్థి ఉద్యమాలు నిర్వహించే క్రమంలో నేడు దేశానికి అత్యంత ప్రమాదకరమైన హిందుత్వం మతోన్మాదానికి ఎదురునిలిచి విద్యార్థులు ధైర్యంగా పోరాడాలని ఈ క్రమంలో ప్రజాస్వామ్యయుతంగా పారదర్శకంగా వ్యవహరించే తీరును జార్జిరెడ్డి ఆచరణ స్ఫూర్తితో విద్యార్థులు అడుగులు ముందుకు వేయాలన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ లో జార్జి రెడ్డి న్యూక్లియర్ ఫిజిక్స్లో గోల్డ్మెడల్ సాధించి విద్యార్థి లోకానికి ఎంతో ఆదర్శప్రాయంగా నిలిచాడని ఆయన స్ఫూర్తిని నేటి విద్యార్థి లోకం అందుకొని ముందుకు సాగాలని విద్యార్థులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో,పి డి ఎస్ యు డివిజన్ అధ్యక్షులు మురళి నాయకులు శివ, సాయి, అశోక్, పృధ్వీ,రాణి,నవ్య శ్రీ, బాలరాజు, రాకేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి ఆలయ రహదారి భూమి పూజ



జన్నారం రూరల్, ఏప్రిల్ 08, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండల కిష్టాపూర్ చర్లపల్లి మధ్యలో పెద్దమ్మతల్లి ఆలయానికి గ్రామంలో అదర్యంలో రహదారి భూమికి శంకుస్థాపన చేయడం జరిగిందని దేవునికూడేం సర్పంచ్ గోపాల్ రెడ్డి, స్థానిక గ్రామపంచాయతి సెక్రటరీ సరిత అన్నారు, స్థానిక సమావేశంలో మండల ముదిరాజ్ మహసభ సంఘం అధ్యక్షుడు దండవేని చంద్రమౌళి శుక్రవారం మాట్లాడుతూ గ్రామా రైతులు, గ్రామస్థులు మధ్యలో పెద్దమ్మతల్లి ఆలయానికి మెన్ రోడ్ నుంచి పదిహేను పిడ్స్ వెడల్పు రహదారి పెద్దమ్మతల్లి దేవస్థానం పోడవు వరకు బూమి ఇచ్చినందుకు గ్రామ ముదిరాజ్ సంఘ సభ్యులు, గ్రామంలో వున్న గ్రామస్థులకు కృతజ్ఞతాలు తెలిపారు, ఈ సమావేశంలో దేవునిగూడెం, ఎంపిటీసి మత్య శంకరయ్య, రైతులు, సాన రాజయ్య, వాసాల రవి, సదర్ల లచ్చన్న, ఈర్ల నర్సయ్య, గోట్లా రజమల్లి, అట్టేం రావి ముదిరాజ్, సింగసాని రాజన్న, సింగాసాని రమేష్, సింగసాని తిరుపతి, సింగాసాని సతీష్ ముదిరాజులు, దండనేని కాంతయ్య, దండనేని శ్రీనివాస్ దండనేని నారాయణ ముదిరాజులు, పుట్టకోక్కుల పెద్దన్న పుట్టకోక్కుల నరేష ముదిరాజులు, గ్రామస్థులు, తదితరులు వున్నారు.

## రైతు రాజ్యంగా మార్చడమే సిఎం కెసిఆర్ లక్ష్యం

**వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**



వికారాబాద్ బ్యూరో 0 8 ఏప్రిల్ ప్రజాపాలన : రైతు రాజ్యంగా మార్చడమే సీఎం కేసీఆర్ లక్ష్యమని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. శుక్రవారం వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, తాండూర్ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డితో కలిసి కోట్ పల్లి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన కార్యాలయ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ కార్యాలయ నిర్మాణం త్వరగా పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్, వైస్ చైర్మన్, ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొడంగల్ మున్సిపాలిటీలో టీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు నిరసన



ప్రజాపాలన కొడంగల్ ప్రతినిధి ఏప్రిల్ 08:కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో రైతు పండించిన యాసంగి పంటను కొనుగోలు చేయాలని నల్ల జెండాలను ఇళ్ల పై ఎగురవేసి, నల్ల జెండాలతో రైతులతో కలిసి బైక్ ర్యాలీ లో పాల్గొనడం జరిగింది. శుక్రవరం కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అధ్వర్యం లో టీఆర్ ఎస్ శ్రేణులు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు నుంచీ అంబేద్కర్ చౌరస్తా మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. వారి ధాన్యాన్ని కేంద్రమే కనుకోలు చేయాలన్నారు. ర్యాలిలో టీఆర్ ఎస్ యువనాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిబాపూలే 196 వ జయంతి ఉత్సవం: జిల్లా కలెక్టర్ నిఖిల



వికారాబాద్ బ్యూరో 0 8 ఏప్రిల్ ప్రజాపాలన : మహాత్మా జ్యోతిభా పూలే 196వ జయంతి ఉత్సవాలను జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 11న ఉదయం 10:30 గంటలకు స్థానిక డిపిఆర్సి భవనం మద్గుల్ చిట్టంపల్లిలో ఘనంగా నిర్వహించబడునని జిల్లా కలెక్టర్ కే.నిఖిల శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహాత్మా జ్యోతిభా పూలే జయంతి వేడుకలలో ప్రజలు, వివిధ బి సి సంఘ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## మర్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న ఎమ్మెన్నార్ ఐ పి ఎల్ ఆల్ -2



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 8 ప్రజాపాలన ప్రతినిధి : ఇబ్రహీంపట్నం నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్,3 రౌండ్ మొదటి మ్యాచ్ జెయింట్ గ్రౌండ్ ఇబ్రహీంపట్నం (శ్రీశైలం టీం) వర్సెస్ బోడకొండ హెూరాహెూరీగా జరిగిన పోరులో బోడకొండ విజయం , జట్టు విజయంలో కీలక పాత్ర వహించిన హరీ నాయక్ కు ముఖ్య అతిథిగా విచ్చేసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు మరియు నగదును అందజేసిన ఇబ్రహీంపట్నం నియోజీకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెన్నార్ ఫౌండేషన్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈసీ శేకర్ గౌడ్ (మామ) ఈ కార్యక్రమంలో ఎమ్మెన్నార్ యువసేన ప్రెసిడెంట్ కమలాకర్ రెడ్డి, కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,జంగా రెడ్డి, మర్రి రాంరెడ్డి,రజినీకాంత్ గౌడ్,పాండు రంగారెడ్డి,కృష్ణ రెడ్డి, ఎమ్మెన్నార్ యువసేన నాయకులు మనోజ్ రెడ్డి,మరియు ఆర్గనైజర్లు శ్రీశైలం యాదవ్, మహేష్ గౌడ్,చరణ్ ముదిరాజ్,శేకర్ గౌడ్,ధనరాజ్,శివ గౌడ్,రవేష్ రాథోడ్,శివ సింగర్,గోవర్ధన్ రెడ్డి,చిన్న,యోగి,టిల్లు,శివ గౌడ్,సందీప్,బీరప్ప, కృష్ణ,మధు,చందు,ఇరు జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.

## షేవాలాల్ నూతన బంజారా భవన్ ను సందర్శించిన మంత్రి సత్యవతి రాథోడ్



మేడిపల్లి, ఏప్రిల్ 8 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా హైదరాబాద్ బంజారా హిల్స్ లో నూతనంగా నిర్మిస్తున్న షేవాలాల్ బంజారా భవన్ పూర్తి కావస్తున్న తరుణంలో గిరిజన శాఖ మాత్యులు సత్యవతి రాథోడ్ గిరిజన నాయకులు, కార్పొరేటర్లులతో కలిసి నూతన బంజారా భవన్ ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ కార్పొరేటర్ డాక్టర్ సుభాష్ నాయక్, బోడుప్పల్ కార్పొరేటర్ భూక్యా సుమన్ నాయక్, భద్రు నాయక్, శివ నాయక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## ఉపాధి వేట

పరీక్షలయ్యాక ఏదన్న పని చేయాలి. అర్థశాస్త్రం చదివిన తెలివిడితో ఏదన్న ఉత్పత్తి చేయాలి. మార్కెటింగ్ చేయాలి. వ్యాపారం చేయాలి అని ధ్యాస పట్టుకుంది. పదవ తరగతి నుంచి మూడేండ్లపాటు ఎకనమిక్స్ చదువుకోవడంవల్ల అంటిన జ్ఞానం ఇది.

ప్రింటింగ్ ప్రెస్ పెట్టాలనే ఉద్దేశంతో పుస్తకాలంటే ఇష్టం కాబట్టి, పత్రికలకు పేపర్ బోయ్‌గా పని చేశాను. అలా అనేక పత్రికలు చదివాను. ప్రింటింగ్ ప్రెస్‌లో పని నేర్చుకోవాలనుకున్నాను. రాజన్న ప్రింటింగ్ ప్రెస్ అని ప్రింటింగ్ ప్రెస్‌ను తన కొడుకు పేరిట పోచమల్లు భీమయ్య నడిపేవాడు. ఆయన గ్రామ పంచాయితీలకు, మున్సిపాలిటీలకు అచ్చైన రసీదు బుక్కులు, రిజిష్టర్లు సప్లయ్ చేసేవాడు. ప్రభుత్వానికి సప్లయ్ చేసే కాంట్రాక్టరుగా, ఏజెంటుగా ఆయన స్వభావం మిగతా వ్యాపారవేత్తలకు భిన్నంగా ఉండేది. మాట తీరు ఆనాటి రాజకీయ నాయకులవలె, పట్వారీలవలె, దాక్షీకంగా ఉండేది.

ఆయన కొడుకు పేరు పెట్టిన రాజన్ ప్రింటింగ్ ప్రెస్‌ను సరిగా నడిపేవాడు కాదు. ఆ ఊరు, ఈ ఊరు తిరిగి ఆర్డర్లపై రిజిష్టర్లు, బిల్లు ఓచర్లు సప్లయ్ చేస్తూ ప్రెస్సు మూసేవాడు. నేను పని నేర్చుకుంటానని చేరడంతో సరేనని సంతోషించాడు. అక్షరాలు కంపోజ్ చేయడం ఎలాగో నేర్చుకుందామంటే ఆయన ఎప్పుడూ స్థిరంగా ఉండేది లేదాయె. రబ్బరు స్టాంపులు తయారు చేయడం మాత్రం చూశాను. నేర్చుకున్నాను. ప్రింటింగ్ ప్రెస్‌లో ఇంకు పూసే రోలర్లని సరస్ అనే దాంతో స్వయంగా పోత పోసేవాళ్ళం. సరస్ వేడి చేసినప్పుడు దుర్గంధం భరించవశం అయ్యేది కాదు. దాన్ని సరచ్చు అని పిలిచేవాళ్ళం. పోచమల్లు భీమయ్య జీతం ఇవ్వకపోయినా మానసికంగా హింసకు తక్కువ ఉండేది కాదు.

ఆ తర్వాత రేడియో డీలర్‌షిప్ తీసుకోవాలని, రేడియోలు తెప్పించి అమ్మాలనుకున్నాను. జగిత్యాలలో రెండు రేడియోల షాపులు ఉండేవి. ఎల్ రమణ తండ్రి ఎల్.జి. రామ్ నేషనల్ ఎకో రేడియోలను, సైకిళ్ళను తెప్పించి అమ్మేవాడు. కస్తూరి రాజనర్సయ్య మర్ఫి రేడియోలను,, ఫిలిప్స్ రేడియోలను తెప్పించి అమ్మేవాడు. నేను పత్రికలలో కనబడే ఢిల్లీ అడ్రసుల నుండి ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపాను. ఓ రేడియో తెప్పించాను. తెప్పించడం సరే షాపు లేకుండా అమ్మడం ఎలా? తిరిగి తిరిగి అలసిపోయాను. ఆ రేడియో మాకే పనికి వచ్చింది.

ఆ తర్వాత మద్రాసుకు ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపి రబ్బరు స్టాంపులకు ఆర్డర్లు సేకరించి రబ్బరు స్టాంపులు సప్లయ్ చేశాను. తక్కువ పెట్టుబడితో వ్యాపారం చేయడానికి సంబంధించి అనేక ఉపాయాలు చేశాను. శివకాశి క్యాలెండర్ల కంపెనీలతో కరస్పాండెన్స్ చేసి క్యాలెండర్ శాంపుల్స్ తెప్పించాను. ఎంత తిరిగినా ఎవరూ క్యాలెండర్ ఆర్డర్ ఇవ్వలేదు. అందులో దేవుళ్ళ బొమ్మలు చిన్నమ్మకు, మాకు, మా మేనమామకు ఫ్రేములు కట్టుకోడానికి ఉపయోగపడ్డాయి. ఆ తర్వాత కుటీర పరిశ్రమలు గురించి, స్వయం ఉపాధి గురించి ఓ ఆరువందల పేజీల పుస్తకం ప్రకటన సమీక్ష కనపడింది. అది తెప్పించి చదివాను. తక్కువ పెట్టుబడితో ఏ వ్యాపారం చేయాలో నాకు అందుబాటులో ఉండేవి చాలా తక్కువ కనిపించాయి. ఒకటి బొంబాయి మిఠాయి తయారు చేయడం. గిరగిరా తిప్పి దూదిలాగా మిఠాయి తయారు చేయడం. మరొకటి కొవ్వొత్తులు తయారు చేయడం, కొవ్వొత్తులు తయారు చేయడం బాగుంటుంది అనుకున్నాను. ఆ ప్రయత్నం పెట్టుబడి చాలక మధ్యలోనే ఆగిపోయింది. జీవితంలో పెట్టుబడి లేకుండా, ఏదీ సాధ్యం కాదని, అనుభవం మీద తెలిసివచ్చింది. ఆర్డర్లమీద ఏజెంటుగా పని చేయడంలో పెట్టుబడి తక్కువ అని గమనించడం జరిగింది. దాంతో కొన్ని పత్రికలు తెప్పించాలను కున్నాను. అప్పటికే ఆర్ఎస్ఎస్ ముఖ్య శిక్షక్‌గా జాగృతి, ఆర్గనైజర్, అటల్ బిహారి వాజ్‌పేయి సంపాదకత్వంలో వెలువడే పత్రికను తెప్పించే వాడిని అన్నీ కలిపి వంద పత్రికల దాకా వచ్చేవి. ఆ సమయంలోనే జ్యోతి, జ్వాల అని వారపత్రికలు వెలువడ్డాయి. ఒక ఆర్.ఎం.పి. డాక్టర్ ఆంధ్ర సెటిలర్ జ్యోతి, జ్వాల పత్రికల్లో తన వ్యాసాలు పత్రికలో వచ్చాయని చూపేవాడు. ధర్మతేజ అనే పత్రిక కూడా తెప్పించాను. అందులో నా రచనలు కొన్ని అచ్చయ్యాయి.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

# ఒకే దేశం ఒకే కొనుగోలు విధానం అమలు చేయాలి

### తెలంగాణ రాష్ట్రం పై కేంద్రానికి ఎందుకంత వివక్ష: లింగాల కమల్ రాజు



మధిర ఏప్రిల్ 8 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం నాడు మండల పట్టణ టీఆర్ఎస్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీతో నల్లజెండాలతో నిరసన తెలిపిన టిఆర్ఎస్ నాయకులు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు పాల్గొని ఈ నిరసన దీక్షలో భారీగా బైక్ ర్యాలీ పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో పండిన ప్రతి గింజ కేంద్రం కొనుగోలు చెయ్యాలి. వరి ధాన్యం కొనుగోలు విషయంలో కేంద్రం తీరుకు నిరసనగా మధిర టౌన్ లో నల్లజెండాలతో లిజడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజుభారీ మోటార్ సైకిల్ ర్యాలీ మామూలేతెలంగాణ రాష్ట్రంలో రైతాంగం ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేసే విషయంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా రాష్ట్ర పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు శుక్రవారం నాడు మధిర టౌన్ లో ప్రజాప్రతినిధులు, రైతులు, నాయకులతో కలసి జడ్పీ చైర్మన్, టిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు నల్లజెండాలతో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమంలో దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా ఉందని దానిని జీర్ణించుకోలేక కేంద్రంలో ఉన్న బీజేపీ సర్కారు పెద్దలు తెలంగాణ పై కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతాంగానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేసి వారికి అన్ని రకాలుగా అండగా ఉంటున్నారని వ్యవసాయాన్ని పండుగగా మార్చి రైతుల ఇళ్లల్లో పండుగ వాతావరణం తీసుకివచ్చారని తెలిపారు తెలంగాణ రాష్ట్రంలో పంటలు బాగా పండి రైతులు ఆనందోత్సాహాలతో ఉంటే కేంద్ర ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. వరి కొనుగోలు బాధ్యత కేంద్రానిదే అని ఆయన గుర్తు చేశారు. ఒక రాష్ట్రంలో మొత్తం వరి ధాన్యం కొనుగోలు చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ఆంక్షలు పెట్టి కొనుగోలు చేయకుండా తప్పించుకునే ప్రయత్నాలు చేయడం దుర్మార్గపు చర్య అన్నారు. ఒకే దేశంలో ఒకే కొనుగోలు విధానం ఉండాలని ఆయన డిమాండ్ చేశారు.

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ స్ఫూర్తితో పోరాడి కేంద్రం చేత వరి ధాన్యం కొనుగోలు చెపిస్తామని తెలిపారు. రైతులను ఇబ్బంది పెడితే భవిష్యత్ లో తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. రాష్ట్రంలో పండిన ప్రతి గింజ కేంద్రం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అప్పటి వరకు తమ పోరాటాన్ని ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, రైతులు మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగేశ్వరరావు సొసైటీ అధ్యక్షులు కృష్ణ ప్రసాద్, ఆత్మ కమిటీ చైర్మన్ కోటేశ్వరరావు మండల టిఆర్ఎస్ అధ్యక్షుల్ను శ్రీనివాస్ రాఘవ శ్రీనివాస్ వార్డు కౌన్సిలర్ లు వెంకన్నహరీష్ జయకర టిఆర్ఎస్ నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

## జమాలపురం వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు దంపతులు



మధిర ఏప్రిల్ 8 ప్రజా పాలన ప్రతినిధి నియోజకవర్గ పరిధిలో ఎర్రుపాలెం మండలం జమలాపురం గ్రామంలో తెలంగాణ చిన్న తిరుపతిగా ఉన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా ముఖ్య అతిథి జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజువేంకటేశ్వరస్వామి వారి కళ్యాణం సందర్భంగా పట్టు వస్త్రాలను సమర్పించిన జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు.తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధి గాంచిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం జమలాపురం నందు జరుగుతున్న శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం నాడు శ్రీ అలివేలుమంగ ,పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వార్ల దివ్య కళ్యాణ మహోత్సవం లో జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు దంపతులు పాల్గొన్నారు ముందుగా వారికి ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు ఆలయంలో జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. కార్యక్రమంలో ఆయన వెంట పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## మాటూరు హైస్కూల్ విద్యార్థులకు అగ్నిమాపక దళ సిబ్బందిచే అగ్ని ప్రమాద నివారణపై అవగాహన



మధిర ఏప్రిల్ 8 ప్రజా పాలన ప్రతినిధి మండలం పరిధిలోని శుక్రవారంనాడు మాటూరు గ్రామంలో జిలుగుమాడు ఫైర్ స్టేషన్ కి సంబంధించిన అగ్నిమాపక దళ సిబ్బంది, ఫైర్ అధికారి వెంకటేశ్వరరావు నేతృత్వంలో మాటూరు హై స్కూల్ విద్యార్థులకు అగ్ని ప్రమాదాల నివారణపై చక్కని అవగాహన కల్పించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ దీవి సాయికృష్ణమాచార్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఫైర్ అధికారి వెంకటేశ్వరరావు, లీడింగ్ ఫైర్ మెన్ రాంబాబు, భాస్కర్ లు అగ్ని ప్రమాద సమయాల్లో నివారణకు వారు ఉపయోగించే వివిధ రకాల వస్తువులను వాటిని ఉపయోగించే విధానాన్ని విద్యార్థులకు సవివరంగా తెలియజేశారు. అనంతరం గ్యాస్ సిలిండర్ నుంచి మంట వచ్చే సందర్భంలో ఎలా నిరోధించాలో ప్రత్యక్షంగా విద్యార్థులకు అవగాహన పరచడం జరిగింది. అనంతరం ఉత్తమ లీడింగ్ ఫైర్మెన్ అవార్డు గ్రహీత రాంబాబును పాఠశాల సిబ్బంది దుశ్శాలువాతో సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు లీడింగ్ ఫైర్ మెన్ రాంబాబు, కె మోహన్, బి భాస్కర్ రావు టి మోహన్, కె రాంప్రసాద్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టానికి విరుద్ధం నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్





ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 8 ప్రజాపాలన ప్రతినిధి :ట్రాన్సఫరెన్సీ , ఎకౌంటు బులిటీ పేరుతో కేంద్రంలో ఉన్న మోడీ సర్కారు తెచ్చిన నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి ఉరితాడుగా మారే ప్రమాదం ఉందని , ఈ సర్క్యులర్ పేదలకు మెరుగైన పని కల్పన కంటే కార్పొరేట్ కంపెనీల సెల్ ఫోన్లు , సిమ్ కార్డులు గ్రామీణ ప్రాంతాలకు ప్రమోట్ చేసే చర్యలాగ ఉంది. దీని అమలుకు రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన సర్క్యులర్ నెం 333 ని తక్షణమే రద్దు చెయ్యాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేస్తున్నది. పని ప్రదేశంలో కూలీల ఫోటోలు ఉదయం 11 గంటలకు ఒక సారి , సాయంత్రం 2 లేదా ఐదు గంటల లోపు స్మార్ట్ ఫోన్ల ద్వారా మెట్లు అప్ లోడ్ చేస్తేనే కూలీల మస్టర్ గుర్తించి వేతనాలిస్తామనటం చట్ట మౌలికాంశాన్ని తూట్లు పొడవడమే అవుతుంది. ఎలాంటి పని కొలతలు , పని గంటలు తో నిమిత్తం లేకుండా పని చేయగలిగిన వయోజనులకు పని కల్పన, చట్ట ప్రకారం నిర్ణీత వేతనాలు చెల్లించాలనే మార్గదర్శికాలకు విరుద్ధంగా కేంద్రం లోని బిజెపి మోడీ ప్రభుత్వం కేంద్ర పాలిత ప్రాంతాలకు ,రాష్ట్ర ప్రభుత్వాలు కు అదేశాలివ్వడం ఆందోళన కలిగిస్తుంది. ఈ సర్క్యులర్ ప్రకారం ప్రతి మెట్ కు అండ్రాయిడ్ 10 వర్షన్ ఫోన్ , 4జి లేదా 5జి కనెక్షన్ ఉంటేనే నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్ యాఫ్ సపోర్టు చేస్తుందని సర్క్యులర్ లో పేర్కొన్నారు రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేదలు ఇంత ఖరీదైన ఫోన్లుకొనుగోలు చేయడం అసాధ్యమైన అంశం. ఆదివాసీ ఏజెన్సీ ప్రాంత గిరిజనులతో పాటు వెనుకబడిన ప్రాంతాల్లో ఉన్న పేదలను పనికి దూరం చెయ్యడమే అవుతుంది. ప్రతి మెట్ రోజూ 20 కూలీల ఫోటోలు అప్ లోడ్ చెయ్యడం, ప్రతి గ్రూప్ లో 50శాతం మహిళలు తప్పని సరిగా ఉండాలి అనటం మెట్లకు పని భారం పెరిగే ప్రమాదం ఉంది. ఫోన్లు లేనివారు , రీఛార్జ్ చేసుకో లేనివారు అనివార్యంగా చట్టం ద్వారా పొందే పని హక్కును కోల్పోతారు. ఈ నిర్ణయం పేదలకు పని కల్పన కంటే కార్పొరేట్ బహుళజాతి కంపెనీల సెల్ ఫోన్స్ ,సిమ్ కార్డుల ప్రమోట్ పైనే కేంద్ర ప్రభుత్వం కేంద్రీకరణ చేసిన్నట్లు కనిపిస్తుంది. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి అంజయ్య కందుకూరి జగన్ .

## కెసీఆర్ పిలుపు మేరకు దెందుకూరు గ్రామంలో రైతు ధర్నా



మధిర ఏప్రిల్ 8 ప్రజా పాలన ప్రతినిధి మండలం పరిధిలో దెందుకూరు గ్రామంలో శుక్రవారం నాడు కేంద్ర ప్రభుత్వం రైతుల పక్షాన వ్యతిరేకంగా పనిచేస్తుందని దానికి నిరసనగా టిఆర్ఎస్ నాయకులు ఆధ్వర్యంలో నల్లజెండాలతో నిరసన తెలుపుతూకేంద్రం ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో వరి ధాన్యం కొనుగోలు చెయ్యాలి గ్రామంలో నల్లజెండాలతో నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బంధు సభ్యులు చుంచువిజయ్, కొల్లూరి శ్రీను,గుర్రం రామారావు,మాదాల శరత్,అల్లు అంకబాబు,కోటరాజేంద్ర, గుర్రంవీరప్రసాద్, అమిరనేనివెంకటేస్వరరావు, పగడిపల్లిఉద్దండు,రాములు,బ్రమ్మం,గంజి,సుబ్బరావు,బుగ్గవీటి కిరణ్, వెంకటప్పయ్య, అద్దంకి రామకృష్ణ, బొజ్జ శ్రీహరి, గుర్రం, శివప్రసాద్, గుర్రం అచ్చియ్య,చల్లా హనుమంతరావు పలువురు ప్రజాప్రతినిధులు, రైతులు, , గ్రామ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శంకరబడి సుందరాచారి 45 వర్ధంతి ఘనంగా నివాళి



మధిర ఏప్రిల్ 8 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం నాడు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో లోరచయత,తెలుగుతల్లి ముద్దుబిడ్డ మహానుభావులు స్వర్గీయ శంకరం బాడి సుందరాచారి గారి 45 వ వర్ధంతి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మధిర నియోజకవర్గ కార్యాలయంలో ఘనంగా నిర్వహణ వారి చిత్ర పటానికి పూలదండ వేనివాళులుఅర్పించి మాతెలుగుతల్లికి మల్లె పూదండ అను గొప్ప ఉత్తేజ పూరితమైన, తెలుగుతల్లి ,తెలుగుప్రాంత ప్రాశస్త్యాన్ని ఆలపించు గేయాన్ని రచించిన శంకరం బాడి సుందరాచారిగారికి శతకోటి వందనాలు సమర్పించిన రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం రాష్ట్రటీడీపీ కార్యదర్శి చేకూరి శేఖరబాబు మధిర టౌన్ మున్సిపాలిటీ టీడీపీ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు మధిర మున్సిపాలిటీ ఒకటవ వార్డు కౌన్సిలర్ పగిడి పల్లి విజయమ్మ కాసిరావు వేల్పులకొండ సీనియర్ తెలుగుదేశం నాయకురాలు పోతినేని వరమ్మ నాయకులు వట్టి కొండ నాగేశ్వరరావు మేడా వెంకటేశ్వరరావు మధిర నియోజకవర్గ తెలుగుయువత నాయకులు శివ ,సతీష్, ప్రశాంత్, శ్రీను తదితరులు

## రావినూతల గ్రామంలో నరేంద్రమోడీ దిష్టిబొమ్మ దహనం


బోనకల్, ఏప్రిల్ 8 ప్రజా పాలన ప్రతినిధి: టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు జడ్పీ చైర్మన్ మరియు లింగాల కమల్ రాజు ఆదేశానుసారం కేంద్రం వరి ధాన్యం కొనాలని ఆందోళన కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాల్లో ప్రతి రైతు ఇంటి పైన నల్లజెండా కట్టి నిరసన తెలియజేశారు. అనంతరం బోనకల్ మండల కమిటీ, రైతు సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో రావినూతల గ్రామ టిఆర్ఎస్ శాఖ సహకారంతో బస్టాండ్ సెంటర్ నందు నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఒకే దేశం ఒకే కొనుగోలు విధానాన్ని అమలు చేయాలని, తెలంగాణపై కేంద్రానికి ఎందుకు ఇంత వివక్షతని, రైతులను ఇబ్బంది పెడితే కేంద్రం తగిన మూల్యం చెల్లించక తప్పదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జున రావు, రావినూతల గ్రామ సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్, మండల రైతు కన్వీనర్ వేమూరి ప్రసాద్, రైతు సంఘం అధ్యక్షుడు కాకాని శ్రీనివాసరావు, మండల నాయకులు బంధం శ్రీనివాసరావు, చెల్ది ప్రసాద్, ఎస్టి సెల్ మండల అధ్యక్షులు మూడవత్ సైదా, టిఆర్ఎస్ నాయకులు ముడావత్ నాగులు, టిఆర్ఎస్ రావినూతల గ్రామ అధ్యక్ష కార్యదర్శులు బంధం తిరుపతి, తాళ్లూరి ప్రేమానందం, షేక్ పెంటూ సాహెబ్, షేక్ జానీ, నరసింహారావు, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## బాలీవుడ్ లో ఆచార్యుడి హంగామా వున్నట్టా లేనట్టా?




మన స్టార్ హీరోల చిత్రాల్లో ప్రతీ మూవీ ఇప్పుడు పాన్ ఇండియా రేంజ్ లో విడుదలవుతున్నాయి. అయితే ఓ సినిమా విషయంలో మాత్రం కన్ఫ్యూజన్ కంటిన్యూ అవుతోంది. ఇటీవల ఇదే తరహా కన్ఫ్యూజన్ పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన 'భీమ్లానాయక్' విషయంలో నెలకొంది. ఒకేసారి తెలుగుతో పాటు పాన్ ఇండియా వైడ్ గా ఈ మూవీని భారీ స్థాయిలో రిలీజ్ చేస్తారని అంతా భావించారు. దీనిపై వరుస కథనాలు కూడా వినిపించాయి. అయితే హిందీ వెర్షన్ మాత్రం ఇంత వరకు రిలీజ్ కాలేదు. అఫీషియల్ గా హిందీ డబ్బింగ్ వెర్షన్ కు సంబంధించిన ట్రైలర్ ని విడుదల చేశారు కూడా. బి4యు మోషన్ పిక్చర్స్ ఈ మూవీని హిందీలో రిలీజ్ చేయబోతోంది. ఇదిలా వుంటే ఇదే తరహా కన్ఫ్యూజన్ మరో స్టార్ సినిమాకి తలెత్తడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళితే.. మెగాస్టార్ చిరంజీవి 'సైరా నరసింహారెడ్డి' తరువాత చేస్తున్న భారీ యాక్షన్ ఎంటర్ టైనర్ 'ఆచార్య'. స్టార్ డైరెక్టర్ కొరటాల శివ ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించారు. కరోనా కారణంగా షూటింగ్ ఆలస్యమవుతూ వచ్చిన ఈ మూవీ ఇప్పటికే పలు సార్లు రిలీజ్ వాయిదా పడుతూ వస్తోంది.మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలోని కీలక పాత్రలో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న విషయం తెలిసిందే. దీంతో ఈ మూవీపై సహజంగానే అంచనాలు ఏర్పడ్డాయి. మ్యాట్నీ ఎంటర్ టైన్ మెంట్స్ కొణిదెల ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ మూవీ ఎట్టకేలకు ఏప్రిల్ 29న ప్రపంచ వ్యాప్తంగా భారీ స్థాయిలో రిలీజ్ కాబోతోంది. ఇప్పటి వరకు మేకర్స్ విడుదల చేసిన ఫస్ట్ లుక్ లిరికల్ వీడియోస్ సినిమాపై అంచనాల్ని పెంచేశాయి.ఇక రిలీజ్ డేట్ దగ్గరపడుతున్న నేపథ్యంలో చిత్ర బృందం ఇటీవలే ప్రచార కార్యక్రమాలకు ప్రత్యేకంగా ఓ ప్లాన్ ని సిద్ధం చేసుకుని దాని ప్రకారం ప్రచార పర్వాన్ని హోరెత్తించడానికి రెడీ అవుతోంది. అయితే ఈ నేపథ్యంలో ఈ చిత్రానికి సంబంధించిన ఓ ఆసక్తికరమైన విషయం ప్రస్తుతం నెట్టింట వైరల్ గా మారి చర్చకు దారితీస్తోంది.బాలీవుడ్ లో ఆచార్యుడి హంగామా వున్నట్టా లేనట్టా? అని నెటిజన్ లు చర్చించుకుంటున్నారట. అయితే మేకర్స్ మాత్రం ఈ చిత్రాన్ని హిందీలో కూడా రిలీజ్ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారని త్వరలోనే ఆ విషయాన్ని వెల్లడిస్తారని చెబుతున్నారు.మెగాస్టార్ చిరంజీవికి మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కు హిందీలో మంచి మార్కెట్ వుంది. ఇటీవల ట్రిపుల్ ఆర్ తో రామ్ చరణ్ కు బాలీవుడ్ లో మార్కెట్ తో పాటు క్రేజ్ కూడా భారీ స్థాయిలో పెరిగింది. అది 'ఆచార్య'కు ప్లస్ అవుతుందనే ఆలోచనతో మేకర్స్ ఈ మూవీని కూడా హిందీలో విడుదల చేయబోతున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. అయితే మేకర్స్ నుంచి మాత్రం దీనిపై ఇంత వరకు ఎలాంటి ప్రకటన రాకపోవడంతో బాలీవుడ్లో ఆచార్యుడి హంగామా వున్నట్టా లేనట్టా? అని అంతా చర్చించుకుంటున్నారు.

## ఊటీలో వేట సాగిస్తున్న ఘోస్ట్..!



కింగ్ అక్కినేని నాగార్జున నటిస్తున్న లేటెస్ట్ హై ఆక్టేన్ యాక్షన్ థ్రిల్లర్ "ది ఘోస్ట్". టాలెంటెడ్ డైరెక్టర్ ప్రవీణ్ సత్తారు తెరకెక్కుతోన్న ఈ సినిమాలో సోనాలి చౌహాన్ హీరోయిన్ గా నటిస్తోంది. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న 'ది ఘోస్ట్' మూవీకి సంబంధించిన దుబాయ్ షెడ్యూల్ ఇటీవలే పూర్తయింది. ఈ షెడ్యూల్ లో కొన్ని కీలక సన్నివేశాలు – యాక్షన్ ఘట్టాలతో పాటుగా ఒక సాంగ్ ను చిత్రీకరించారు. ఇదే క్రమంలో తదుపరి షెడ్యూల్ ను చిత్ర యూనిట్ ఊటీలో ప్రారంభించారు. ఈ విషయాన్ని ట్విట్టర్ వేదికగా తెలియచేశారు చిత్ర దర్శకుడు ప్రవీణ్ సత్తారు. "ఊటీలో ఉదయాలు ఎప్పుడూ అద్భుతంగా ఉంటాయి" అంటూ 'ది ఘోస్ట్' షూటింగ్ లొకేషన్ లోని ఓ పిక్ షేర్ చేశారు. ఈ చిత్రాన్ని గ్రాండ్ విజువల్స్ తో అధునాతన సాంకేతికతతో అద్భుతమైన లొకేషన్స్ లో గ్రాండ్ స్కేల్ లో రూపొందిస్తున్నారని అర్థం అవుతోంది. ఇందులో నాగార్జున – సోనాల్ చౌహాన్ ఇంటర్ పోల్ ఆఫీసర్స్ గా కనిపించనున్నారు. గుల్ పనాంగ్ – అనైకా సురేంద్రన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన 'ది ఘోస్ట్' మూవీ టైటిల్ అండ్ ఫస్ట్ లుక్ మోషన్ పోస్టర్ మంచి రెస్పాన్స్ తెచ్చుకున్నాయి. యాక్షన్ ప్యాక్డ్ రోల్ లో నాగ్ గెటప్ మరియు ఆయన మేకోవర్ అక్కినేని అభిమానుల్ని ఆకట్టుకుంటున్నాయి. సోనాలి నారంగ్ సమర్పణలో శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్పి మరియు నార్త్ స్టార్ ఎంటర్టైన్మెంట్ ప్రై.లి బ్యానర్స్ పై నారాయణ్ దాస్ కె నారంగ్ – పుష్కర్ రామ్మోహనరావు – శరత్ మరార్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ముఖేష్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా.. బ్రహ్మ కడలి ఆర్ట్ డైరెక్టర్ గా వర్క్ చేస్తున్నారు. రాబిన్ సుబ్బు మరియు నభా మాస్టర్ యాక్షన్ కొరియోగ్రఫీ చేస్తున్నారు. వీలైనంత త్వరగా చిత్రీకరణ పూర్తి చేసి సినిమాని థియేటర్లలోకి తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. 'బంగార్రాజు' వంటి బ్లాక్ బస్టర్ నాగార్జున నుంచి రాబోతున్న "ది ఘోస్ట్" సినిమాపై మంచి అంచనాలే ఉన్నాయి. దర్శకుడు ప్రవీణ్ సత్తారు 'పీఎస్వీ గరుడ వేగ' వంటి సక్సెస్ ఫుల్ చిత్రాన్ని అందిస్తారని నమ్ముతున్నారు. మరి ఈ సినిమాతో నాగ్ ఎలాంటి విజయాన్ని అందుకుంటారో చూడాలి.

## 'పుష్ప-2' జేగంట మోగించేది అపుడే!




'పుష్ప: ది రైజ్' ఇంటా బయటా బాక్సాఫీస్ వద్ద దుమ్ము రేపిన సంగతి తెలిసిందే. పుష్ప రాజ్ గా బన్నీ నటన ఆహార్యానికి గొప్ప ప్రశంసలు కురిసాయి. పుష్పరాజ్ ఇమ్మిటేషన్స్ నెవ్వర్ బిఫోర్ అనేంతగా సంచలనం అయ్యాయి. ఇక ఈ సినిమాకి దేవీశ్రీ ఇచ్చిన రాకింగ్ ట్యూన్స్ ఇటు తెలుగు రాష్ట్రాలు సహా అటు ఉత్తరాదినా వేవ్స్ క్రియేట్ చేశాయి. ఇంతటి భారీ విజయం తర్వాత బన్నీ ఇప్పుడు సీక్వెల్ కోసం ప్రిపరేషన్ లో ఉన్నారు. సుకుమార్ పనితనానికి ఇప్పటికే బాలీవుడ్ సహా అన్నిచోట్లా ప్రశంసలు కురుస్తున్నాయి.. తాజా సమాచారం మేరకు.. పుష్ప 2 మొదటి షెడ్యూల్ ను ప్రారంభించడానికి టీమ్ రెడీ అవుతోంది. ఇప్పటికే అల్లు అర్జున్ ప్రిపరేషన్ మొదలు పెట్టే ఆలోచనలో ఉన్నారని సమాచారం. టీమ్ పూర్తిగా మూడు నెలల్లో అన్నివిధాలా సమాయత్తమవుతుంది. జూలైలో సెకండ్ పార్ట్ షూటింగ్ స్టార్ట్ చేసేందుకు చిత్రబృందం ప్లాన్ చేస్తోందని టాక్ వినిపిస్తోంది. సుక్కూ అండ్ టీమ్ ఇప్పటికే లొకేషన్ ల వేట సాగిస్తోంది. స్క్రిప్ట్ పరంగా పుష్ప 2 ప్రీ-ప్రొడక్షన్ వర్క్ ఇప్పటికే ప్రారంభమైంది. అయితే సెట్స్ కి వెళ్లే ముందే అల్లు అర్జున్ తన కుటుంబంతో ఒక చిన్న విహార యాత్రకు వెళతారని సమాచారం. ప్రస్తుతానికి సుకుమార్ డైలాగ్స్పై ఎక్కువ దృష్టి పెట్టాడు. పార్ట్ టూలో పంచ్ లు అదిరిపోతాయని సమాచారం. బ్లాక్ బస్టర్ పుష్పకు డైలాగ్స్ రాసిన శ్రీకాంత్ విస్సా రెండో భాగానికి కూడా డైలాగ్స్ అందించనున్నారు. అలాగే మేకర్స్ ఫస్ట్ షెడ్యూల్ లో ఫహద్ ఫాసిల్ – అల్లు అర్జున్ పై కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారని సమాచారం. ఈ చిత్రంలో భారీ తారాగణం నటించనుంది. రష్మిక బాలీవుడ్ చిత్రాలను జూలై నాటికి పూర్తి ఏసి పుష్ప టీమ్ తో చేరుతుంది.

## మెగా హీరోకి భారీ అడ్వాన్స్ ఇచ్చిన సోని..!



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ మరికొన్ని గంటల్లో 'గని' సినిమా తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. కిరణ్ కొర్ర పాటి దర్శకత్వంలో గని సినిమా ను అల్లు బాబీ మరియు సిద్దు ముద్దలు కలిసి సంయుక్తంగా నిర్మించారు. భారీ అంచనాల నడుమ రూపొందిన ఆ సినిమా తర్వాత వరుణ్ ఎఫ్ 3 సినిమా తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. ఇదే సమయంలో వరుణ్ సోని ఎంటర్ టైన్మెంట్స్ వారితో ఒప్పందం చేసుకున్నాడట. సోని ఎంటర్ టైన్మెంట్స్ వారు ఈమధ్య సౌత్ లో కూడా సినిమాలను నిర్మించేందుకు మరియు వెబ్ సిరీస్ లపై దృష్టి పెట్టింది. అందులో భాగంగానే మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ తో ప్రాజెక్ట్ కు గాను ఏకంగా 18 కోట్ల రూపాయలతో డీల్ ను కుదుర్చుకున్నట్లుగా తెలుస్తోంది. అందుకోసం భారీ మొత్తంలో అడ్వాన్స్ ను కూడా వరుణ్ ఇప్పటికే తీసుకున్నాడని కూడా సమాచారం అందుతోంది. సోని వారు ప్రస్తుతం ఒక భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ ను వరుణ్ తేజ్ తో ప్లాన్ చేస్తున్నారట. అది సినిమా నా లేదా వెబ్ సిరీస్ అయ్యి ఉంటుందా అనే విషయం లో క్లారిటీ రావాల్సి ఉంది. సోని వారి నుండి ఇప్పటి వరకు వచ్చిన పలు సినిమాలు మంచి విజయాన్ని సొంతం చేసుకోవడంతో పాటు ఉత్తర భారతంలో మంచి డిమాండ్ ను కలిగి ఉంటాయి. కనుక వరుణ్ తో వారు చేయబోతున్న ప్రాజెక్ట్ ఖచ్చితంగా ఒక భారీ ప్రాజెక్ట్ గా నిలుస్తుందనే నమ్మకం వ్యక్తం అవుతోంది. వరుణ్ తేజ్ హీరోగా వారు చేయబోతున్న ప్రాజెక్ట్ గురించి ఒకటి రెండు వారాల్లో అధికారిక ప్రకటన వచ్చే అవకాశాలు కూడా కనిపిస్తున్నాయి. ఇప్పటికే వరుణ్ చేతిలో ఉన్న గని మరియు ఎఫ్ 3 సినిమాల షూటింగ్స్ పూర్తి అయ్యాయి. కనుక వెంటనే సోని వారి కి వరుణ్ డేట్లు ఇచ్చే అవకాశాలు ఉన్నాయంటూ సమాచారం అందుతోంది. వరుణ్ ఈ ఏడాదిలోనే సోని వారి ప్రాజెక్ట్ తో ప్రేక్షకుల ముందుకు వస్తాడేమో చూడాలి. మెగా ఫ్యామిలీ హీరోలు వెల్ల వెల్లగా బాలీవుడ్ లో అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే ఆర్ ఆర్ ఆర్ తో రామ్ చరణ్ కు బాలీవుడ్ లో మంచి గుర్తింపు దక్కింది. పుష్ప సినిమా తో అల్లు అర్జున్ కూడా పాన్ ఇండియా స్టార్ అయ్యాడు. కనుక వరుణ్ తేజ్ కూడా త్వరలోనే సోని వారి బ్యానర్ లో చేయబోతున్న సినిమా లేదా వెబ్ సిరీస్ తో పాన్ ఇండియా స్టార్ గా ఎదిగే అవకాశాలు ఉన్నాయంటూ టాక్ వినిపిస్తుంది.

## 'కృష్ణ వ్రిందా విహారి' డైలమాకి కారణం?



బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ క్షణం తీరిక లేనంత బిజీగా ఉన్న నటుల్లో నాగశౌర్య పేరు ఉంది. జయాపజయాలతో పని లేకుండా అతడు వరుసగా చిత్రాల్లో నటిస్తున్నాడు. సొంత బ్యానర్ లో నటిస్తూనే బయటి బ్యానర్లకు పని చేస్తున్నాడు. తాజాగా అతడు నటిస్తున్న కృష్ణ వ్రిందా విహారి రిలీజ్ అప్ డేట్ లేకపోవడం చర్చనీయాంశమైంది. ఇది రొమాంటిక్ ఎంటర్ టైనర్.. నాగ శౌర్య సరసన బాలీవుడ్ నటి షిర్లీ సెటియా నటిస్తోంది. అనీష్ ఆర్ కృష్ణ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ఐరా క్రియేషన్స్ నిర్మించింది. తాజా గుసగుసల ప్రకారం.. కృష్ణ వ్రిందా విహారి వాయిదా పడినట్లు తెలుస్తోంది. తొలుత ఈ చిత్రం 22 ఏప్రిల్ 2022న ప్రేక్షకుల ముందుకు రానుందని మేకర్స్ వెల్లడించారు. కానీ ఉగాది శుభాకాంక్షలు పోస్టర్ లో కానీ మొదటి పాట ప్రకటన పోస్టర్ లో కానీ మేకర్స్ విడుదల తేదీని పేర్కొనలేదు. దీంతో రిలీజ్ తేదీపై అభిమానుల్లో ప్రేక్షకుల్లో అనుమానాలు నెలకొన్నాయి. అయితే టీమ్ నుంచి అధికారిక ప్రకటన వచ్చే వరకు వేచి చూడాల్సిందే. శౌర్య కొన్ని వరుస ప్రయోగాలతో ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాడు. ఈసారి కూడా నేటితరం మెచ్చే కంటెంట్ తో వస్తున్నాడు. రాధికా శరత్ కుమార్ కీలక పాత్రలో నటిస్తుండగా.. ఈ చిత్రంలో వెన్నెల కిషోర్– సత్య– బ్రహ్మాజీ– రాహుల్ రామకృష్ణ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. స్వర సాగర్ మహతి ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్
BUSINESS v/s SOCIAL ENGINEERING
20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి
BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు
SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.
స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది
అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేడ్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం
అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది
మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్
జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989